## నర్సంపేట ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి మరో
# రూ.10 కోట్ల నిధులు విడుదల



నర్సంపేట, ప్రభాతవార్త
నర్సంపేట ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి రూపాయలు పది కోట్లు విడుదలైనట్లు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు.

16లో..




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం30, నవంబర్, 2022 16 పేజీలు


## ప్రభుత్వ నగదు ప్రోత్సాహం అందక ఎదురు చూపులు

# బాలింతలకు.. బకాయిలు



ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్ :
కేసీఆర్ కిట్ పథకం కేవలం కిట్లకే పరిమితమౌతోంది. ప్రభుత్వం అందించే నగదు ప్రొత్సహం మాత్రం ఇవ్వడం లేదు. అడపిల్లకు పుడితే రూ.13వేలు, మగబిడ్డ పుడితే రూ.12 వేలు ఇస్తున్నారు. ఈ ప్రొత్సహకాలను రెండు కాన్పులకు అందజేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ప్రస్తుతం పురుడు పోసుకున్న శిశువులకు మాత్రం కిట్‌లు మాత్రమే అందుతున్నాయి. నిధుల కొరతతో లబ్ధిదారుకులకు మాత్రం బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ కావడం లేదు. దీంతో బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాలు, ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేకుండా పోయింది.

- కేసీఆర్ కిట్‌లతోనే సరిపెడుతున్న ప్రభుత్వం
- ప్రభుత్వ ఆస్పత్రిల్లో పెరుగుతున్న ప్రసవాలు
- నగదు అందజేతపై సన్నగిల్లుతున్న నమ్మకం





2 లో..

## భయం భయంగా
# విధులు



## జబ్బకు తుపాకి ఉంటేనే భరోసా

ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్
పోడు పోరులో ఘర్షణలు కేసులు జైళ్లకు కొందరు పోడు రైతులు అత్మహత్యలు, చోటు చేసుకున్న విషయం విదితమే కాని చంద్రుగొండ రేంజర్‌ను గోత్తెకోయలువేట కోడవళ్లతో ఈనెల 23న నరికి చంపడంతో పారెస్ట్ శాఖలో ఒక్కసారిగా అందోళన పెరిగింది. దీంతో తాము అడవుల్లోకి పోలేమని తుపాకులు ఉంటేనే అడవి రక్షణకు అడుగులు వేస్తామని అనడమే గాక అందోళనలు చేపట్టి తమ డిమాండ్‌ను ప్రభుత్వం ముందు పెట్టడంతో ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించి తుపాకులు ఇవ్వడానికి అంగీకారం తెలపడంతో పారెస్ట్ సిబ్బంది విదుల్లోచేరి పోడు సర్వేలో నిమగ్న మైనప్పటికి భయాందోళ నుండి ఇంకా బయట పడలేదు భయం భయం గానే విదులను నిర్వహిస్తున్నారు.

2లో..

## ఎస్సీఎస్టీ అట్రాసిటీ బాధితులకు సత్వర న్యాయం చేయాలి



ముఢనమ్మకాల నిర్మూలను కృషి చేయాలి

16లో..

## పనులలో నాణ్యత లోపం లేకుండా చూడాలి



అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక

16లో..

# నిధులు నిల్

- మూడు నెలలుగా సిబ్బందికి జీతాల్లేవ్
- అప్పుల పాలవుతున్న సర్పంచ్‌లు
- నిధులు విడుదల అయితేనే పరిపాలన సులభతరం

నల్లబెల్లి, ప్రభాతవార్త :
గత ఆరు నెలల ముందు నుండి 14వ ఆర్థిక ప్రణాళికకు సంబందించిన నిధులు గ్రామపంచాయతీలకు రాకపోవడంతో పరిపాలన కొనసాగింపు ఇబ్బందిగా మారిందని దీంతో సర్పంచ్‌లు అప్పుల పాలై అనేక కష్టాలలో కూరుకుపోయినట్లు పలువురు సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని అన్ని గ్రామాల గ్రామపంచాయతీలలో ప్రభుత్వం నుండి నిధులు విడుదల కాక అభివృద్ధి పనులు చేయాలంటే సర్పంచ్‌లు అప్పుల పాలు కావాల్సిందే






16లో..

# భయం భయంగా విధులు

(మొదటి పేజీ తరువాయి..)

గతంలో అంటే 1986 వరకు పారెస్ట్ అదికారులకు సిబ్బందికి తుపాకులను ఇచ్చారు అయితే నాడు నక్సల్స్ కార్యకలాపాలు ఉధృతంగా ఉండటం అడువులను అదారం చేసుకుని దళాలు తమ కార్యకలాపాలు కొనసాగించడంతో పారెస్ట్ శాఖతోపాటు ప్రభుత్వం సందిగ్దంలో పడింది .పారెస్ట్ శాఖ వద్ద ఉంటే తుపాకులు కేవలం అడవిని కాపాడటంకోసం కట్టెస్మగ్లర్ల నుండి అడవిని రక్షించడం కోసం అదేక్రమంలో తమతాము కాపాడుకోవడం కోసంనాడు ప్రభుత్వం తుపాకులను ఇచ్చారు కాని మావోయిస్టునక్సల్స్ పోలీసుల నుండే తుపాకులు గుంజుకోవడం తుపాకులకోసం స్టేషన్లపై దాడులుచేసి తీసుకునిపోవడం కొన్నిసార్లు బ్లాస్టింగ్ పెట్టి తుపాకులు తీసుకుని పోయిన ఘటనలు ఉండటంతో పారెస్ట్ సిబ్బంది తుపాకులతో అడవులవైపుగా పోతే నక్సల్స్ గుంజుకునే ప్రమాదం ఉండటంతో పారెస్ట్ శాఖ వద్ద ఉండే తుపాకులను ప్రభుత్వం తీసుకుని అడవి రక్షణ కోసం బీట్ అఫీసర్ తుపాకి లేకుండానే వెళ్లి తమ విదులను నిర్వహించడం ప్రారంబించారు.సమస్యతీవ్రతను బట్టి పోలీసుల సహకారం తీసుకుని అడవులను కాపాడే పనిలోనే ఉన్నారు. అయినా కారణం ఎవ్వరైనా అడవిమాత్రం రోజురోజుకు తరగిపోతూనే ఉంది.సిబ్బంది పెరిగినా అడవికి కాపాడటంలో విఫలమవుతూనే ఉన్నారు.ఇదే సమయంలో పోడు వ్యవసాయం కోసం గిరిజనులు అడవులను నరకడం సాగుగా మార్చి పంటలు వేసి దానిపైననే అదారపడి బతుకుబండిని లాగిస్తున్న తరణంలో ప్రభుత్వం పోడు భూముల విషయంలో ఏదో ఒకటి తేల్చకుంటా రేపు మాపు అని కాలయాపన చెయ్యడం,ఇదే తరణంలో ప్రభుత్వం ఒకవైపు పోడుకు పట్టాలు ఇస్తానని చెబుతూనే మరోవైపు పోడు సాగులోఉన్న గిరిజనరైతుల పంటలను ద్వంసం చెయ్యడం ట్రంచ్‌లు కోట్టంతో పోడురైతులపారెస్ట్ సిబ్బంది మద్యవైరం బాగా పెరిగింది.పరిష్కరించాల్సిన ప్రభుత్వం దూడను పాలు తాగమని చెప్పి బర్రెను తన్నమని చెప్పినట్లుగా వ్యవహరించిన తీరువల్లనే ఈఅగాదం ఏర్పడిందనే అబిప్రాయం కూడా వ్యక్తమవుతున్నది.అసలు 2006కు ముందు ఎన్నిఎకరాలు పోడుకొట్టారు 2011నుండి 2016వరకు అడవి ఎంతద్వంసం అయింది అనేదానిపై కూడా ప్రజల్లో వివిద రకాలు అబిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి 2011నుండి 2016మద్యలోనే అడవి బాగా తరిగి పోయిందనే వాదన కూడా ఉంది.అందుకే ప్రభుత్వం తాను ఏమిచెయ్యదల్చుకుందో అది చేస్తేగాని తర్వాత దానిపై స్పష్టత వస్తుంది. దానికి ఏలాంటి పరిష్కారం అనేది కూడా ప్రభుత్వమే అలోచించాల్సి ఉంది. ఎందుకంటే ప్రతిపక్షాలను పరిగణలోకి తీసుకునే పరిస్థితిలో ప్రభుత్వం లేకపోవడంతో అ బరువును ప్రభుత్వమే మోయాల్సి ఉంటుంది. అయితే ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలలో జాప్యం జరగు తుండటంతో విదులు నిర్వహిస్తున్న సిబ్బందిలో కొంత భయంతో పాటు అందోళనలు కన్పిస్తున్నాయి. ఈలాంటి సమయంలో తమకు తుపాకులు ఇవ్వడమే గాక కూబింగ్ పద్దతిలో 15నుంచి 20మందిని ఒకటీమ్‌గా వేసి ప్రతి డివిజన్‌లో ఒకస్టేషన్‌ను ఏర్పాటు చేస్తేనే కొంత భరోసా కల్పించిన వారు అవుతారు.ప్రభుత్వం ఈపారెస్ట్‌శాఖ కు ఎలాంటి భరోసా ఇచ్చి అచరణలో వారిలో ఎలాంటి మనోధైర్యంను నింపుతుందో చూడాలి.

# బాలింతలకు బకాయిలు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు ప్రభుత్వం కేసీఆర్ కిట్ పథకంను ప్రవేశపెట్టింది. ఈ పథకం ప్రారంభం నుంచి ప్రభుత్వ ఆస్పత్రికి గర్భిణులు రావడంతో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగింది. ప్రజా ఆరోగ్యంతోపాటు ప్రభుత్వ ఆస్పత్రుల పై ప్రజలకు నమ్మకం కలిగించేలా అనేక రకాల కార్యక్రమాలను చేపడుతోంది.అందులో భాగంగా మాతాశిశు సంరక్షణకు పెద్ద పీట వేస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే నిరుపేద గర్భిణులకు ప్రసవానికి ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి అప్పుల పాలు కాకుండా, ప్రభుత్వ ఆస్పత్రిలోనే ప్రసవం అయ్యేలా సకల సౌకర్యాలు కల్పించింది.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ కిట్ పథకం సత్ఫలితాలు ఇస్తున్నప్పటికి, కేవలం బాలింతలకు కేసీఆర్ కిట్ ఇచ్చి సరిపెడుతున్నారు. కానీ ప్రభుత్వం అందించే నగదు ప్రోత్సహం మాత్రం ఇవ్వడం లేదు. అడపిల్లకు పుడితే రూ.13వేలు, మగబిడ్డ పుడితే రూ.12 వేలు ఇస్తున్నారు. ఈ ప్రోత్సహకాలను రెండు కాన్పులకు అందజేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ప్రస్తుతం పురుడు పోసుకున్న శిశువులకు మాత్రం కిట్‌లు మాత్రమే అందుతున్నాయి. నిధుల కొరతతో లబ్ధిదారుకులకు మాత్రం బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ కావడం లేదు.దీంతో బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాలు, ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్న ఫలితం లేకుండా పోయింది. 2021 ఏప్రిల్ నుంచి మార్చి 2022 వరకు అనేక మందికి నగదు అందలేదు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ప్రభుత్వానికి నివేధక పంపించినప్పటికి నిధుల లేమితో లబ్ధిదారులకు నగదు అందడం లేదని వైద్యాధికారులు చెబుతున్నారు. గర్భిణులు ప్రతి నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలి. వివిధ రకాల టీకాలు వేయడంతో పాటు ఆరోగ్య పరీక్షుల చేస్తారు. పురుడు పోసుకున్నంక పుట్టిన శిశువుకు టీకాలు వేయడంతో పాటు వారి ఆరోగ్యానికి ఉపయోగపడే కిట్ ఇస్తారు. రెండు నెలల తర్వాత ఆరోగ్యంగా ఉండటానికి నాణ్యమైన, పౌష్టికాహారం తీసుకోవడానికి రూ.3 వేల వారి ఖాతాలో జమ చేస్తారు. ప్రసవ సమయంలో మగ శిశువు పుడితే రూ.4 వేలు, ఆడపిల్ల పుడితే రూ.5 వేలు జమ చేస్తారు. తర్వాత మూడున్నర నెలల్లో టీకా ఇవ్వడానికి రూ. 3వేలు, 9 నెలల్లో వేయించడానికి రూ.2 వేలు అందజేస్తారు. బాలింతలకు నాలుగు విడుతల్లో ప్రోత్సహకాలు మంజూరు చేయాలి. కానీ అధికారుల నిర్లక్ష్యంతో నగదు సకాలంలో రాక చిన్నారులు, గర్భిణులలకు పౌష్టికాహారం పొందిందేందుకు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు.

## వ్యాసరచన పోటీల్లో అశోక్ కుమార్‌కు ప్రధమ స్దానం

వరంగల్ క్రైమ్ నవంబర్ 29 ప్రభాతవార్త:

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో మామునూర్ పోలీసు శిక్షణ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న కొత్తపల్లి అశోక్ కుమార్ ప్రధమ స్దానంలో నిలిచారు. సోమవారం హైదరాబాద్లో జరిగిన బహుమతుల ప్రదానోత్సవంలో రాష్ట్ర డీజీపీ మహేందర్రెడ్డి చేతుల మీదుగా 20 వేల నగదు రివార్డుతో పాటు ప్రశంసా పత్రాన్ని ఎస్.ఐ అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై పోటీలు నిర్వహించి మానసిక ఉల్లాసాన్ని కలిగించిన నగర పోలీస్ కమిషనర్ డా.తరున్ జోషి మామునూర్ ఎసిపి ఎ.నరేష్ కుమార్ లకు కృతజ్ఞత తెలియ జేశారు.

## చలో ఢిల్లీ గోడ ప్రతులను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాజయ్య



వరంగల్ నవంబర్ 29ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు జనాభా నిష్పత్తి ప్రకారం వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ దళిత సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన కార్యక్రమానికి సంభందించిన చలో డిల్లీ కరపత్రాలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు జనాభా నిష్పత్తి ప్రకారం వర్గీకరణ చేయాలని డిసెంబర్ 12,13, తేదీల్లో చలో డిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని శీతాకాల పార్లమెంటు సమావేశంల్లో వర్గీకరణ బిల్లు ఆయా రాష్ట్రాలకువచ్చే విధంగా పార్లముంట్లో చట్టబద్దత కల్పిచాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే ఎస్సి వర్గీకరణ చేస్తామని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలు గడిచిన ప్పటికి విస్మరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి మాదిగలు బిజెపి పార్టీని గ్రామాల్లోకి రానివ్వకండా అడ్డుకుంటామని పార్లమెంటు భవనానికి డా.బిఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపెందర్, మాదిగ జెఏసి రాష్ట్ర అధ్యక్షులు బొల్లికొండ వీరేందర్, ఎం హెచ్ పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి బాబు, విద్యార్ది విభాగం రాష్ట్ర అధ్యక్షులు బొచ్చు ప్రవిణ్ మాదిగ, ఐ.కా.స నాయకులు తదాతరులు పాల్గొన్నారు.

## ఇంచార్జి ఎంపిడివోగా బాధ్యతలు చేపట్టిన జవహర్‌రెడ్డి



వేలేరు ,ప్రభాతవార్త:

వేలేరు మండల ఇంచార్జి ఎంపీడీవో గా ధర్మసాగర్ ఎంపీడీవో జవహర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు మంగళవారం మండల ప్రజాపరిషత్ కార్యలయంలో విధుల్లో చేరారు. కాగా వేలేరు లో ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న కే రవీందర్ 10 రోజుల పాటు శిక్షణ తరగతులకు వెళ్లినట్లు అధికారులు తెలిపారు.

## బాలుని కుటుంబాన్ని పరామర్శించిన రాజనాల

పోచమ్మమైదాన్, నవంబర్ 29, ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని వరంగల్ చౌరస్తాకు చెందిన గంగా సింగ్ కుమారుడు ఆర్పి సందీప్ గొంతులో చాక్లెట్ ఇరుక్కొని మృతి చెందిన విషయం తెలుసుకున్న టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి వారి నివాసానికి వెళ్లి మృతి చెందిన బాలుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, ఆయన కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో గంగా సింగ్ కుటుంబ సభ్యులు, ముఖ్యనాయకులు గీత దివాకర్, దోలాపురి, పోలేపాక ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు ఈ కేవైసీ స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం



భీమదేవరపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త

రైతులకు ఈ కేవైసీ పై స్పెషల్ డ్రైవ్ వ్యవసాయ అధికారులు నిర్వహించారు. మంగళవారం మండల వ్యవసాయ అధికారి అబ్జల్ పాషా ఆధ్వర్యంలో జిల్లా సాంకేతిక వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ భీమదేవరపల్లి మండల పరిధిలోని ముల్కనూర్ కొత్తపల్లి గట్ల నర్సింగాపూర్ ముస్తాఫాపూర్ మల్లారం గ్రామాల్లో ఈ కేవైసీ అభ్యంతర ఉన్న రైతులందరకి అవగాహణ కల్పించి బ్యాంకు ఖాతాలకు ఆధార్ ఫోన్ నెంబర్ లింక్ వేలిముద్రలు ఈ కేవైసీ సెంటర్‌లో రైతులు ఈ కేవైసీ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంజలి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు

పోచమ్మమైదాన్, నవంబర్ 29, ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ జిల్లా బీజేపి అధికార ప్రతినిధి తాబేటి వెంకట్ గౌడ్ తండ్రి దేశాయిపేటకు చెందిన కొండ్లె ఉపేంద్రం మంగళవారం అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న బీజేపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు మృతుల నివాసాలకు వెళ్లి పార్థీవ దేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబాలు మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యనాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కాళోజి సేవా పురస్కారం సామాజిక బాధ్యతను పెంచింది

హ్యూమన్ రైట్స్ స్టేట్ ఆక్టివ్ సభ్యులు సాగంటి మంజుల

వరంగల్ నవంబర్ 29ప్రభాతవార్త:

కాళోజి సేవ పురస్కారంతో మరింత సామాజిక బాధ్యతను గౌరవాన్ని పెంచిందని సామాజిక వేత్త హ్యూమన్ రైట్స్ స్టేట్ ఆక్టివ్ మెంబర్, లెక్చరర్ సాగంటి మంజుల అన్నారు. వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాళోజి సేవా పురస్కార్ 2022 అవార్డుల సందర్బంగా తాను చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి గౌరవించడం శాంతోషంగా ఉందని అన్నారు. నగరంలోని. తి.తి.దే కళ్యాణ మండపంలో నిర్వహించిన అభినందన సభలో శాలువాతో సన్మానించి జ్ఞాపికతో అభినందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీ ఆర్టిస్ట్ గీత సింగ్, ఫౌండేషన్ చైర్మన్ కొండమీది రాజన్ బాబు, దార్న దేవేందర్, మధుకర్‌గౌడ్, బూర విద్యాసాగర్, రోజా క్రియేషన్స్ శ్యామ్ సువదర్, యాకుబ్, ఎర్రన్న పాల్గొన్నారు.

## మంత్రికి ముంపు ప్రాంతాల నివేదికను అందజేసిన తూర్పు ఎమ్మెల్యే

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

సీఎం కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలతో ఇటీవల వరదలు వచ్చిన సమయంలో వరంగల్‌లో ముంపుకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి నివేదికను సమర్పించాలని సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ముంపుకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి ఇరిగేషన్ శాఖ అధికారులతో క్షుణ్ణంగా చర్చించి ముంపు ప్రాంతాలు, వరదనీటి తరళింపు కాలువల నిర్మాణంపై ప్రతిపాదనలు నివేదకను తయారు చేసి మంగళవారం ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డితో కలిసి జిల్లా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు అందజేయడం జరిగింది. సీఎం కేసీఆర్ నివేదికను పరిశీలించి, ముంపు ప్రాంతాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టనున్నారని వారు తెలిపారు.

# ఎమ్మెల్యే పెద్దిపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

**- టిఆర్ఎస్ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి**



*చెన్నారావుపేట, నవంబర్ 29, ప్రభాతవార్త*

నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిపై రాజకీయ పార్టీలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తక్షణమే మానుకోవాలని టిఆర్ఎస్ మండల కన్వీనర్, వైస్ఎంపిపి కంది కృష్ణారెడ్డి అన్నారు. ఈ మేరకు స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళ వారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల నర్సంపేట పాదయాత్రలో ఎమ్మెల్యే పెద్దిపై వ్యక్తిగతంగా చేసిన అనుచిత వాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తు న్నామన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో సుదర్శన్‌రెడ్డి చేసిన పోరాటం ఎంతో విలువైందన్నారు. అలాంటి వ్యక్తి ఎల్లప్పుడు నియోజక వర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధే ద్యేయంగా పనిచేస్తు న్నారన్నారు. ఇక్కడి పరిస్థితులు కాని తెలంగాణ ఉద్యమ చరిత్ర కాని రాజకీయాలపై కనీస అవగాహన లేని షర్మిల ఇలా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలు తమ పద్దతిని మార్చు కోవాలని లేని పక్షంలో తగిన మూల్యం తప్పదన్నారు. ఈ సమా వేశంలో గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, మాజీ జడ్పిటిసి రాంరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కందకట్ల సాంబయ్య, జున్నుతుల శ్రీధర్‌రెడ్డి, ఎడ్ల మల్లయ్య, కడగండ్ల యాకయ్య, గొడిశాల సురేందర్, గట్ల కృష్ణయ్య, ఐలిరెడ్డి, ఉన్నారు.

# మున్సిపల్ కమీషనర్‌పై చర్యలు తీసుకోవాలి



*నర్సంపేట, నవంబర్ 29, ప్రభాతవార్త*

నర్సంపేట కమీషనర్‌గా విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కమీషనర్ వెంటకస్వామిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పట్టణ కమిటి కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు నెలల క్రితం నర్సంపేట మున్సిపల్ కమీషనర్‌గా వెంకటస్వామి వచ్చిన రోజు నుండి మున్సిపాలిటిలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికుల నుండి మేనేజర్ క్యాడర్ వరకు తెలంగాణ కమీషనర్ వేదింపులకు పాల్పడుతున్నారని, ఇటీవల కాలంలో ప్రభుత్వ కార్యక్రమం జరుగుతుంటే పారిశుద్ధ్య కార్మికునిపై చేయి చేసుకోవడం జరిగిందన్నారు. ఇదేం పద్దతి అని ప్రశ్నించిన తోటి ఉద్యోగులను వ్యక్తిగతంగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడి ఆ ఉద్యోగిని ఇబ్బందులకు గురి చేయడం జరిగిందన్నారు. కార్మికుల రోజు పనికి వెళ్తున్న క్రమంలో హాజరు సమయంలో గంటల కొద్ది మీటింగ్‌లు పెట్టి ఒక్కొక్క కార్మికుల్ని వ్యక్తిగతంగా బనాయించే టటువంటి రెండు పద్దతుల్లో మాట్లాడటం జరుగు తుందన్నారు. దానివల్ల కార్మికులు మానసిక ఇబ్బందు లకు గురవుతున్నారన్నారు. ఉద్యోగుల పట్ల కార్మికుల పట్ల కలుపుపోయే పద్దతిలో ఉండాల్సిన కమీషనర్ అహంకార పురితమైన టువంటి పద్దతుల్లో వ్యవమరిస్తున్నారన్నారు. మున్సిపల్ కమీషనర్ ఆగడాలపై తక్షణమే విచారణ చేసి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని లేకపోతే సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, పట్టణ నాయకులు ఇప్ప సతీష్, జగన్నాధం కార్మిక్, లక్ష్మినారాయణ, మొలుగూరి రాజు, ఎనుగుతల నరేష్, మేరుగుర్తి రమేష్, సాంబయ్య, మధు, నర్సింహరాములు తదితరులు పాల్గొన్నారు.

# భార్యా భర్తల గొడవలో రాజకీయ రంగు

**- పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కిన పంచాయితీ**

**- భర్తను 3 రోజులు పోలీస్ స్టేషన్లో ఉంచి హింసించిన పోలీసులు**

**- కోర్టును ఆశ్రయించిన అబ్బాయి కుటుంబ సభ్యులు**

**- పోలీస్ స్టేషన్‌కు వచ్చిన న్యాయమూర్తి ఉపేందర్ రావు**



*మరిపెడ, నవంబర్ 29, ప్రభాతవార్త:*

మహబూబాబాద్ జిల్లాలోని మరిపెడ మండలం ఉల్లెపల్లి గ్రామ శివారు భూక్యా తండకు చెందిన జర్పుల నవ్యశ్రీని గూడూరు మండలం చిన్న ఎల్లాపురం గ్రామానికి చెందిన బోడ కౌసల్య కుమారుడు బోడ వినోద్ కుమార్‌తో ది.వి. 18-05-2022న వివాహం జరిగింది. అయితే గత మూడు నెలల నుండి వినోద్ కుమార్ మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని నన్ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మరిపెడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. గత మూడు రోజుల క్రితం మరిపెడ పోలీసులు నవ్యశ్రీ భర్త వినోద్ కుమార్‌ను నీ భార్య నీ మీద ఫిర్యాదు చేసిందని పోలీసు స్టేషన్‌కు రావాలంటూ సమాచారమివ్వగా వెంటనే వచ్చారు. ఆ క్రమంలోనే కౌన్సిలింగ్ పేరుతో మూడు రోజుల పాటు వినోద్ కుమార్‌ను పోలీస్ స్టేషన్లోనే అనేక చిత్రహింసలకు గురిచేశారంటూ వినోద్ కుమార్ తల్లి కౌసల్య ఆరోపించారు. అయినా పోలీసులు వినోద్ కుమార్‌ను పోలీస్ స్టేషన్ నుండి విడుదల చేయకపోవడంతో వెంటనే వరంగల్ జిల్లా న్యాయసేవా సంస్థను ఆశ్రయించారు. మంగళవారం మరిపెడ పోలీస్ స్టేషన్‌కు వచ్చి జరిగిన విషయాలను పోలీసులు, ఇరువురి కుటుంబ సభ్యులతో చర్చించారు. అనంతరం ఉపేందర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగి అయిన వినోద్ కుమార్‌ను పోలీసులు మూడు రోజుల పాటు పోలీస్ స్టేషన్లో ఎలాంటి నేరారోపణలు ఋజువు కాకున్నా ఎలా ఉంచుతారని పోలీసులను ప్రశ్నించారు. ఈ విషయాన్ని త్వరితగతిన పరిష్కారం చూపాలన్నారు.

**భార్యా భర్తల ఘర్షణలో రాజకీయ రంగు**

రెండు కుటుంబాల సభ్యులు ఒక చోట కూర్చొని భార్యాభర్తల మధ్య చోటుచేసుకున్న ఘర్షణను తెలుసుకొని పరిష్కరించుకునే అవకాశం ఉన్నప్పటికీ కొంతమంది అధికార పార్టీకి చెందిన నాయకులు భార్య తరపున వచ్చి పోలీసులపై ఒత్తిడి తీసుకువచ్చి కేసు అయ్యేంతవరకు తీసుకువచ్చారు. దీంతో భార్య నవ్యశ్రీ భర్త వినోద్ కుమార్‌ల మధ్య మరింత దూరం పెంచి ఇంకా రెండు కుటుంబాల మధ్య వైరం పెంచే విధంగా ఆ నాయకులు వ్యవహరించారని పోలీసు స్టేషన్‌కు వచ్చిన ప్రజలు చర్చించుకుంటున్నారు. భార్యాభర్తల మధ్య జరిగిన ఘర్షణను ఇద్దరిని కూర్చోబెట్టి చర్చిస్తే పరిష్కారం అయి ఉండేదని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

## దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు

*చెన్నారావుపేట, నవంబర్ 29, ప్రభాతవార్త*

పాదయాత్రలో దాడికి పాల్పడిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తోట మహేందర్ తెలిపారు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండలంలో సోమవారం పాదయాత్ర చేపట్టిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్దిపై చేసిన అనుచిత వాఖ్యల పట్ల టిఆర్ఎస్ శ్రేణులు బగ్గుమన్నారు. ఇందులో భాగంగానే శంకరంతండా, లింగగిరిలో పాదయాత్ర బృందం వాహనాలపై రాళ్లదాడి చేయడమే గాక క్రాస్ రోడ్డులోని దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నిప్పంటించారు. ఈ ఘటనకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ మండల అధ్యక్షుడు జక్క వెంకటేశ్వర్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన టిఆర్ఎస్ మండల నాయకుడు జల్లి గ్రామానికి చెందిన తొగరు చెన్నారెడ్డితో పాటు మరికొంత మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## నేరాలు-దారుణాలు



## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

*భూపాలపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త*



అక్రమ అరెస్ట్‌లతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని వైఎస్సార్ తెలంగాణ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో పార్టీ అధినేత్రి షర్మీల అరెస్ట్‌కు నిరసనగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల విషయంలో పోరాటం చేస్తున్న షర్మీలను అక్రమంగా అరెస్ట్ చేయటం పట్ల ఖండించారు. శాంతియుతంగా నడుస్తున్న పాదయాత్రను అడ్డుకోవటం కోసం అరెస్ట్ చేశారని,కాళేశ్వరం ప్రాజెక్టులో అక్రమాలకు పాల్పడిన సీఎం కేసిఆర్ త్వరలో జైలుకు పోవటం ఖాయమని అన్నారు. షర్మీల యాత్రకు తెలంగాణ ప్రజల నుండి అపూర్వ స్పందంన రావటంతో ఓర్వలేకనే కొంత మంది విచ్చిన్నకారులు షర్మీల వాహనంను ద్వంసం చేశారని, అదే విధంగా షర్మీలను అరెస్ట్ చేయటం జరిగిందన్నారు. అరెస్ట్ చేసినంత మాత్రానా పాదయాత్ర ఆగదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీను, సంపత్, నరేష్, ప్రవీణ్, శ్యామల, స్వప్న, భాస్కర్, రాము తదితరులు పాల్గోన్నారు.

## మహిళలపై అనుచిత వాఖ్యలు చేసిన రాందేవ్ బాబాను వెంటనే అరెస్టు చేయాలి

*నర్సంపేట, నవంబర్ 29, ప్రభాతవార్త*



మహిళలపై అనుచితవ ఆఖ్యలు చేసిన రాందేవ్ బాబాను వెంటనే అరెస్టు చేయాలని ఏఐఎఫ్‌డిడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగల రాగసుధ డిమాండ్ చేశారు. మంగళవారం అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సమాఖ్య ముఖ్య కార్యకర్తల సమావేశం నర్సంపేట పట్టణంలోని ఓంకార్ భవన్‌లో మార్త సుద అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందు వుద్దారకులం అని చెప్పే రాందేవ్‌బాబా, చాగంటి గిరకపాటి లాంటి వాళ్ల మహిళల వస్త్రదారణపై అసభ్య వాఖ్యలు చేయడం సిగ్గు చేటని ఆడవాళ్లపై కనీస గౌరవం లేకుండా ఆడవాళ్ల బాట్టలు లేకున్నా బాగుంటారని వాఖ్యానించి ఆర్ఎస్ఎస్, బిజెపి హీన సంస ృతిన తెలియచెప్పారని వెంటనే రాందేవ్ బాబును అరెస్టు చేసి నిర్భయ చట్టం క్రింద శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గణిపాక బిందు, పసునూరి సాంబలక్ష్మి, సుమలత, సౌజన్య, ఆశ, సుజాత, అనిత తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా పీడీఎస్ బియ్యం తరలిస్తే చర్యలు

*దుగ్గొండి, నవంబర్ 29, ప్రభాతవార్త*

అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని తరళిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ నవీన్‌కుమార్ అన్నారు. మండలంలోని పనికర గ్రామంలో మంగళవారం లక్క నరేష్ అక్రమంగా పీడీఎఫ్ బియ్యంను ఇంటిలో నిల్వ ఉంచుకున్నారన్నారు. తనిఖీ చేయగా ఐదు క్వింటాళ్ల పీడీఎఫ్ బియ్యం దొరికాయన్నారు. అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

పరకాల వార్త

# అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఆరూరి రమేష్

పర్వతగిరి, నవంబర్ 29, ప్రభాతవార్త

పర్వతగిరి మండలంలోని వడ్లకొండ గ్రామంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లునావత్ పంతులు లునావత్ కమల పంతులు, జడ్పిటిసి బానోతు సంగులాల్, జడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి సర్వర్, స్థానిక సర్పంచ్ మండల సర ్పంచ్ల ఫోరం అధ్యక్షులు అమడగాని రాజుయాదవ్, చిన్నపాక శ్రీనివాస్, మండల రైతుబంధు కన్వీనర్ మనోజ్‌గౌడ్, గొర్రె దేవేందర్, పిఎసిఎస్ చైర్మన్లు మేడిశెట్టి రాములు, మాజీ జడ్పిటిసి టిఆర్ఎస్ జిల్లా నాయకులు జన్ను నర్సయ్య,



తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు వెంకన్న, గోరుగుట్టతండా సర్పంచ్ జీడి గట్టయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు అత్తి రేవతి -కుమార్, ఎంపిటిసి పతంగి ఉప్పలయ్య, ఉపసర్పంచ్ వల్లందాసు రంగయ్య, మాజీ ఎంపిపి తక్కళ్లపెల్లి సంపత్‌రావు, రైతుబందు కన్వీనర్ పట్టాపురం సారంగం, వార్డు సభ్యులు, పట్టాపురం వెంకట్‌రాజ్, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు బైరి మహేష్, టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అద్యక్షులు వల్లందాసు చిన్న రంగయ్య, కుమార్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మనోహర్, తెలంగాణ అంబేద్కర్ కమిటీ కుమార్, రాంచందర్, ఏలియా, మధుకర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలి

## తెరాస మండల అధ్యక్షుడు నరసింహానాయక్

రాయపర్తి, నవంబర్ 29, ప్రభాతవార్త




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని టిఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు మునావత్ నర్సింహానాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి అండ్ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మ ంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు మండల కేంద్రంలో టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ఇన్‌చార్జి ముద్రబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బూత్ కమిటీలు 150మంది ఓటర్లకు ముగ్గురు ఇన్‌చార్జిలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ భలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నివర్గాల అభివృద్ధి పొందాలనే సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. తెరాస మండల అధ్యక్షులు ఆకుల సురేందర్‌రావు, స్థానిక సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపిటిసిలు బిల్లా రాధిక సుభాష్‌రెడ్డి, ఐత రామ్‌చందర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్‌యాదవ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎండి.నయీమ్, మండల సహాయ కార్యదర్శి తౌడిశెట్టి రామారావు, దేవస్థాన డైరెక్టర్ చిన్నాల ఉప్పలయ్య, మార్కెట్ కమిటి డైరెక్టర్ ఎండి ఉస్మాన్ మండల పార్టీ ముఖ్య నాయకులు మల్యాల నర్సింహా మూర్తి, మచ్చ సత్యం, ఎండి.అక్బర్, పురం అనిల్, పాల్గొన్నారు.

# బీజేవైఎం ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేత

పర్వతగిరి, నవంబర్ 29, ప్రభాతవార్త

భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర శాఖ ఆదేశం మేరకు తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేయాలని,నిరుద్యోగులకు ఇవ్వాల్సిన నిరుద్యోగ భృతిని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పర్వతగిరి మండల బీజేవైఎం అధ్యక్షులు గొల్లపల్లి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకు చెల్లిస్తామన్న నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలని,అన్ని శాఖలకు సంబంధించిన నోటిఫికేషన్లు జారీ చేసి ఉద్యోగాలు భర్తీ చేయాలని భారతీయ జనతా పార్టీ యువమోర్చా తరుపున వారు డిమాండ్ చేశారు.లేదా తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువయోర్చా ఉపాధ్యక్షులు తౌడొజు శ్రవణ్ చారి, మండల అధ్యక్షుడు జాటోతు




శ్రీనివాస్ నాయక్, మండల ఇన్చార్జి,దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బన్న ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు కుడికాల శ్రీధర్, ఓబీసీ మోర్చా జిల్లా కోశాధికారి బత్తిని జలంధర్, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తాటికాయల నరసయ్య, మండల ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బిజెపి మండల కార్యవర్గ సమావేశం..**

అనంతరం మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు.సమావేశంలో శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లడం పార్టీ బలోపేతం కోసం తెలంగాణలో అధికారమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాల్సి ఉంటుందని అన్నారు. బిజెపి పర్వతగిరి మండల ఇన్చార్జి, దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బన్నా ప్రభాకర్ పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

# నిరుద్యోగులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

రాయపర్తి, నవంబర్ 29, ప్రభాతవార్త

నిరుద్యోగ బృతి ఇస్తానని గద్దెనెక్కిన కేసిఆర్ నిరుద్యోగు బృతి ఇవ్వకుండా మోసం చేశారని బిజెవైఎం జిల్లా సెక్రటరి నూనె అనిల్ అన్నారు. భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర వ్యాప్తంగా పిలుపు మేరకు నిరుద్యోగ సమస్యలను, నిరుద్యోగ బృతి హామి నెరవేర్చాలని తహసీల్దార్ కుసుమ సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిజాం రాక్షస పాలన నడుస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో ఉద్యోగ నోటిఫికేషన్ భర్తీ చేయలేదన్నారు. నిరుద్యోగ బృతి ఇస్తానని గద్దెనెక్కిన సీఎం కేసిఆర్ ఇప్పటి వరకు ఇవ్వకపోవడం సిగ్గు చేటు అని అన్నారు. నోటిఫికేషన్లు పత్రిక ప్రకటణలకే పరిమితం అయ్యాయని ఎన్నికల్లో హామి ఇచ్చిన లక్ష ఉద్యోగాల భర్తిని వెంటనే పూర్తి చేయాలని అర్హులైన నిరుద్యోగులకు నిరుద్యోగ బృతి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే యువ మోర్చా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేస్తామని అన్నారు. రాభోయే ఎన్నికల్లో కుటుంబ పాలన నుండి విముక్తి కలిగి బిజెపి ప్రభుత్వం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం నియోజకవర్గ కన్వీనర్ ఎనగందుల శ్రావణ్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు వడ్లకొండ రవి, బిజెవైఎం జిల్లా కార్యదర్శి రాపాక ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి బూర్గు నవీన్, బిజెవైఎం మండల కార్యదర్శి మంచాల సుమన్, బిజెవైఎం నాయకులు పెండ్యాల గణేష్, ఉపాధ్యక్షులు ప్రకాష్, శివనేత్ర పాల్గొన్నారు.



# హత్యాయత్నం కేసులో ముగ్గురి అరెస్ట్

కాటారం, నవంబర్ 29, ప్రభాతవార్త

ఈనెల 25న గారెపల్లి గ్రామానికి చెందిన కొట్టె బాపుపై జరిగిన హత్యాయత్నం కేసులో ప్రధాన నిందితుడు గంట మహేష్, అతడితో పాటు ఉన్న డోలి నవీన్, బొడ్డు రాజశేఖర్‌లను మంగళవారం అరెస్ట్ చేసి జ్యూడిషియల్ రిమాండ్‌కు పంపించినట్లు కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు, కాటారం ఎస్ఐ సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైన సరే ఉపేక్షించేది లేదని కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు హెచ్చరించారు. కాటారం మండలంలో ఇటీవల జరిగిన హత్యాయత్నం కేసులో నిందితులను అరెస్ట్ చూపి వారు మాట్లాడారు. చట్టాలను ఉల్లంఘిస్తూ నేరప్రవృత్తితో ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే వారిపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే కాటారం, గారెపల్లి గ్రామాలతో పాటు కాటారం సర్కిల్ పరిధిలోని ఆయా గ్రామాల్లో నిఘా ఉంచడం జరిగిందని తెలిపారు. చక్కటి భవిష్యత్‌ను నాశనం చేసుకొని తల్లిదండ్రులకు చెడ్డపేర్లు తెస్తూ నేర ప్రవృత్తిని ఎంచుకొని, జల్సాలకు అలవాటు పడి యువత తమ బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఇలాంటి విషయాల్లో కాటారం మండలకేంద్రంలో అనేకమందిని గుర్తించినట్లు



తెలిపారు. ఇకనుండైనా సదరు వ్యక్తులు తమ నేర రూపమైన విధానాన్ని వీడనాడి తమ జీవితాలను బంగారుమయంగా మల్చుకొని, తల్లిదండ్రుల పేర్లు, గ్రామం పేరు నిలిపే విధంగా మల్చుకొని ప్రశాంత వాతావరణంలో బతకాలని సూచించారు. యువత ఎక్కువగా మద్యం, గంజాయి మాదకద్రవ్యాలకు అలవాటు పడి తమ జీవితాలను గుల్లా చేసుకుంటున్నారని, దీంతో యువత ఎక్కువశాతం అనారోగ్యం భారిన పడుతున్నారని తెలిపారు. రోడ్లవెంట ద్విచక్రవాహనాలను అతివేగంగా నడుపుతూ పాదచారులను, నివాసముంటున్న ప్రజలను తీవ్ర ధ్వని శబ్దంతో భయాందోళనకు గురి చేస్తున్నట్లు ఇప్పటికే తమ దృష్టికి వచ్చిందన్నారు. వారిపై పూర్తి నిఘా ఉంచి చట్టపరంగా గట్టి చర్యలు చేపట్టడం జరుతుందని తెలిపారు. నేరాలకు పాల్పడుతూ ఇదే వృత్తిగా భావిస్తూ కొంతమంది అండదండలు ఉంటాయనే మూర్ఖత్వపు ఆలోచనలో పరిభ్రమిస్తూ తమ జీవితాలను నాశనం చేసుకుంటూ నేరాలను పాల్పడితే వారిపై రౌడీషీట్ ఓపెన్ చేయాల్సిన పరిస్థితి ఉంటుందని అన్నారు. ఇప్పటికైన యువత పెడదారిన పట్టకుండా ఉండాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పనులు ఎవరైనా చేస్తే ఎంతటి వారినైనా సరే, వారికి అండదండలు ఎంతగా ఉన్న సరే చట్టం తనపని తాను చేసుకుంటూ పోతుందని అన్నారు. ఇప్పటికైనా యువత మంచి భవిష్యత్‌ను ఎంచుకొని తమ జీవితాలకు బంగారుబాటలు వేసుకోవాలని సిఐ రంజిత్ రావు సూచించారు.

# ఘనంగా ఏబీఎస్ఎఫ్ ఆవిర్భావ సభ

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు29 ప్రభాతవార్త :

కేయూ ఎస్‌డీఎల్‌సీఈ గ్రౌండ్స్‌లో ఘనంగా ఏబీఎస్ఎఫ్ 18వ ఆవిర్భావ సభ జరిగింది. ముందుగా యూనివర్శిటీ పరిపాలన భవనం నుంచి రెండువేల మందితో ర్యాలీ నిర్వహించారు. ఈ రానయలీని ఎబీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇనుగుర్తి సుధాకర్ జెండా ఊపి ప్రారంభించఆరు. పరిపాలన భవనం నుంచి ఎస్‌డీఎల్‌సీఈ గ్రౌండ్ వరకు రానయలీగా వచ్చి తరువాత ఆవిర్భావ సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ హాజరై మాట్లాడుతూ బండి బుచ్చన్న ఏబీఎస్ఎఫ్ స్థాపనలో అనేక




ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. ఈసందర్భంగా తాను ఏబీఎస్ఎఫ్ అన్ని కార్యక్రమాలకు ముందుంటానన్నారు. జిల్లాల వారిగా విద్యార్థుల సమస్యలు గుర్తించి పోరా డాలని విద్యార్థి నాయకులకు సలహాలు ఇచ్చారు.

అనంతరం కేయూ వీసీ ఆచార్య టి.రమేష్ మాట్లాడుతూ విద్యార్థులందరు చదవులో బాగా రాణించి సమాజానికి అహర్నిశలు తోడ్ప డాలన్నారు. కార్యక్రమంలో ఏబీ ఎస్ఎఫ్ గౌరవ అధ్యక్షులు బండి మొగిలి, కన్నం సునీల్, జోరిక రమేష్, స్థానిక కార్పోరేటర్ సోదా కిరణ్, మంద వీరస్వామి,తిరుపతి యాదవ్, వేదాంత్ మౌర్య, తిరుపతి, రాజేష్‌నాయక్, ఐద్వా హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు జయశ్రీ, బొట్ల మనోహర్, పవన్‌కల్యాణ్, నరేష్, అరుణ్‌రాజ్, ప్రతాప్, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్ర సాధనకు దీక్ష చేపట్టిన విధాత కేసిఆర్

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ

రాష్ట్రాన్ని సాధించి, బంగారు తెలంగాణ మార్చి తెలంగాణ ఆత్మ గౌరవాన్ని ప్రపంచ స్థాయిలోచాటిన మహానేత కేసిఆర్ అని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం దీక్షా దివాస్‌ను పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వస్తేనే ప్రజల గోస తీరుతుందని రాత మారుతుందని నమ్మి తెలంగాణ వచ్చుడో కేసిఆర్ చచ్చుడో అని 2009 నంబర్ 29 తేదిన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దీక్ష చేపట్టిన తెలంగాణ రాత మార్చిన రాష్ట్ర విదాత కేసిఆర్ త్యాగాన్ని స్మరించుకున్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, అభివృద్ధి భవష్యత్ కోసం ముఖ్య మంత్రి కేసిఆర్ దీక్ష చేపట్టి తాను ఇచ్చిన మాటకు కట్టుబడి నేడు తెలంగాణ రాష్ట్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న నాయకత్వానికి అండగా నిలబడేందుకు నేడు తెలంగాణ ప్రజలు దీక్ష తీసుకోవాలని కోరారు.

**విచ్ఛిన్నకారుల పట్ల తెలంగాణ సమాజం అప్రమత్తంగా ఉండాలి....**

కవి, గాయకుడు దేశపతి శ్రీనివాస్

తెలంగాణను విచ్ఛిన్నం చేయడానికి కుట్రలు పన్నుతున్న శక్తుల పట్ల తెలంగాణ సమాజం అప్రమత్తంగా ఉండాలని కవి, గాయకుడు దేశపతి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసిఆర్ అమరణ నిరాహార దీక్ష చేపట్టిన నేటితో 13 ఏళ్ల అయిన సందర్భంగా ప్రభుత్వ చీఫ్‌విఫ్ దాస్యం వినయ్‌భాస్కర్ ఆధ్వర్యంలో కాళోజి సెంటర్ వద్ద దీక్షా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసిఆర్ సారథ్యంలో అభివృద్ధి చెందుతున్న తెలంగాణను విచ్ఛిన్నం చేయడానికి కుట్రలు పన్నుతున్న శక్తుల పట్ల తెలంగాణ సమాజం అప్రమత్తంగా ఉండాలన్నారు. అడుగడుగున అడ్డంకులు సృష్టిస్తూ అణిచి వేయాలని చూస్తుందని ఆయన విమర్శించారు. చైతన్యానికి నెలవైన తెలంగాణలో మతోన్మాదుల ఆటలు సాగవని ఆయన హెచ్చరించారు. కేసిఆర్ ఆమరణ దీక్ష సబ్బండ వర్గాలను ఏకం చేసి



ఉద్యమానికి ఊతమిచ్చిందని ఆయన తెలంగాణ పోరాటంలోనే కేసిఆర్ దీక్ష ఒక మైలురాయిగా నిలిచి పోతుంద న్నారు. ఓరుగల్లు కేంద్రంగా సీమాంధ్రుల కుట్రలకు వ్యతిరేకంగా శాసన సభ్యుడుఇగా పోరాడిన చరిత్ర దాస్యం వినయ్ భాస్కర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, మాజీ కూడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, పలు డివిజన్ల కార్పొరేటర్లు అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు కార్యవర్గ సభ్యులు, ముఖ్య కార్యకర్తలు, టిఆర్ఎస్‌కేవి విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో బిజెపి విజయమే లక్ష్యం

## బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ




రాన్ను ఎన్నికల్లో బిజెపి విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త నాయకుడు పనిచేయాలని ఆ దిశగా సమన్వయంగా ముందుకు సాగాలని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ కార్యకర్తలకు సూచించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ స్థాయి డివిజన్ అధ్యక్షులు ఇంఛార్జిలతో, శక్తి కేంద్ర ఇంచార్జిల సమావేశం బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు.బూత్ స్థాయిలో చేయాల్సిన కార్యక్రమాలపై కార్యకర్తలకు దిశ నిర్దేశం చేయడం జరిగింది. టిఆర్ఎస్ ప్రభుత్వ వైఫలాల్యలను ప్రజల్లోకి తీసుకువెళ్లాని కోరారు. కేసిఆర్ ప్రభుత్వం తాటికాయ దోచుకొని ఈతకాయ ప్రజలకు ఇస్తోందని దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి డాక్టర్ వి.మురళీధర్‌గౌడ్, మాజీ మేయర్ డా.టిరాజేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే మార్తనేని ధర్మరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి దేశిని సదానందంగౌడ్, రాష్ట్ర నాయకులు పులి సారోత్తంరెడ్డి, స్థానిక కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్‌రెడ్డి, జిల్లా నాయకుడు డివిజన్ అధ్యక్షులు, ఇంచార్జిలు శక్తి కేంద్రాల ఇంఛార్జీలు తదితరులు పాల్గొన్నారు.

**బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా పేసరు తిలక్‌కుమార్....**

భారతీయ జనతా పార్టీ సంస్థాగత నియామకాలలో భాగంగా బిజెపి హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు నాంపెల్లి శ్రీనివాస్ సంయుక్తంగా కాజీపేట విష్ణుపురి ప్రాంతానికి చెందిన పెసరు తిలక్‌కుమార్‌ని బిజెపి ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించినట్లు వారు తెలిపారు.

# ఏడుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

జనగామ టౌన్, నవంబరు29 ప్రభాతవార్త :

జనగామ జిల్లాకేంద్రంలో పేకాట ఆడుతున్న ఏడుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... జనగామ మండలం యశ్వంతాపూర్ గ్రామంలోని శ్మశానవాటిక వద్దగల మామిడితోటలో మంగళవారం సాయంత్రం పేకాట ఆడుతున్న సమాచారం అందుకున్న ఎస్ఐ రఘుపతి పోలీస్ సిబ్బందితో కలిసి రైడ్ చేయగా యశ్వంతాపూర్ గ్రామానికి చెందిన ఏడుగురు పేకాటరాయుళ్లను



అదుపులోకి తీసుకుని వారిని జనగామ పోలీస్‌స్టేషన్‌కు తరలించి వారివద్ద లభించిన రూ.5180 నగదును సీజ్‌చేసినట్లు తెలిపారు.




# ఉద్యమాలు భవిష్యత్ తరాలకు బాగుచేసేవిగా ఉండాలి

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు29 ప్రభాతవార్త :



తెలంగాణ గడ్డపై బీసీ,ఎస్సీ,ఎస్టీల రాజ్యస్థాపనకై డీఎస్‌పీ (దళితశక్తి ప్రోగ్రాం) అధినేత డా.విశారధన్ మహరాజ్ చేస్తున్న పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర ఆరువేల కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా కేయూలో డీఎస్‌పీ విద్యార్థినాయకులు కేక్‌కట్ చేసి పాదయాత్ర బృందానికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌పీ విద్యార్థి విభాగ రాష్ట్ర కన్వీనర్ అజయ్ మహరాజ్ మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ ప్రాంతానికి ప్రముఖ విద్యాకేంద్రం అయిన కాకతీయ యూనివర్శిటీ విద్యార్థుల త్యాగఫలితమే తెలంగాణ రాష్ట్రం అని విద్యార్థుల ఉద్యమాలు తమ భవిష్యత్ తరాలకు బాగుచేసేవిగా ఉండాలని,తెలంగాణలో బీసీ,ఎస్సీ, ఎస్టీల రాజ్యస్థాపనకై విద్యార్థులు పోరాడాలని కోరారు. విద్యార్థినాయకులు దయాకర్, అశోక్, పాల్, సందీప్, శ్రీను, గణేష్ పాల్గొన్నారు.

# ఎన్‌సీసీ ఆఫీసర్ స్వామిశాడను అభినందించిన కమాండర్ హెచ్‌జె.దుబే




ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు29 ప్రభాతవార్త :

2008 తరువాత మళ్లీ ఇప్పుడు వరంగల్‌గ్రూప్ ఏపీ అండ్ తెలంగాణ డైరెక్టరేట్‌లో ఓవరాల్ సెకండ్‌ప్లేస్ రావడం గొప్ప విజయంగా చెబుతూ ఈవిజయం సాధించిన ప్రతీ ఒక్కరికి శుభాకాంక్షలు తెలుపుతూ ఈవిజయాన్ని హరితకాకతీయ హోటల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ఎన్‌సీసీ ఆఫీసర్ ఎల్‌టి డాక్టర్ స్వామిశాడాను వరంగల్ గ్రూప్ కమాండర్ కల్నల్ హెచ్.జె.దుబే అభినందించారు. అలాగే కాడెట్స్‌ని ఇతర సిబ్బందిని ప్రశంసించారు. ఇదే ఉత్సాహంతో ఢిల్లీ వరకు చేరుకోవాలని మనస్ఫూర్తిగా అభినందించారు. ఈవిజయంలో పాలుపంచుకున్న యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కేడేట్స్‌ని అభినందించారు.

# కంటి వెలుగు గొప్ప కార్యక్రమం

## అందరం కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



దేశంలో ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ కంటి వెలుగు కార్యక్రమం చేస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ నీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో ఆర్థిక వైద్యారోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు అధ్యక్షతన జరిగిన కంటి వెలుగు శిక్షణా కార్యక్రమంలో మంత్రి దయాకర్‌రావు పాల్గొని మాట్లాడారు. గత కంటి వెలుగు కార్యక్రమంలో చూపు పొందిన వారు సీఎం కేసిఆర్‌ని దేవుడిగా పొగుడుతున్నారని చెప్పారు. ఇది చాలా గొప్ప కార్యక్రమం అని దీనిని విజయవంతం చేయడానికి మా శాఖ పూర్తి సహకారం ఉంటుందని ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీలు పెరగటం గొప్ప విషయమని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 80 శాతం పైగా సాధారణ ప్రసవాలు జరుగుతున్నాయన్నారు. సీఎం కేసిఆర్ ప్రారంభించి గొప్ప కార్యక్రమాన్ని అందరు కలిసి విజయవంతం చేయాలన్నారు.

# చరిత్రను మలుపు తిప్పిన కేసిఆర్ దీక్షా

నర్సంపేట, నవంబర్ 29, ప్రభాతవార్త

ప్రత్యేక తెలంగాణ సాధనలో చరిత్రను మలుపు తిప్పిన కేసిఆర్ ఆమరణ నిరాహార దీక్షా ఎంతో మహోన్నతమైనదని నాడు తెలంగాణ సాధకుడు, నేడు తెలంగాణ ప్రగతి సాధకుడు ముఖ్యమంత్రి కేసిఆర్ అని టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ అన్నారు. మంగళవారం దీక్షాదివాస్ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు టిఆర్ఎస్ పట్టణ, మండల పార్టీ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని అమరవీరుల స్థూపం ముందు ఆరోజును గుర్తు చేసుకొని వారి పట్టుదలను కొనియాడుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నామాల సత్యనారాయణ, మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిని కిషన్, నల్లా మనోహర్‌రెడ్డి, దార్ల రమాదేవి, పార్టీ క్లస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లిలో....




మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో కేసిఆర్ దీక్షా దివాస్ కార్యక్రమం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్ మాట్లాడుతూ కేసిఆర్ సచ్చుడో... తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో మొదలైన కేసిఆర్ ఆమరణ నిరాహార దీక్షకు తెలంగాణ ఉద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని ఆయన గుర్తు చేశారు. నాటి ఉద్యమ తీరును తెలియజేసిన మహనీయుడు ముఖ్యమంత్రి కేసిఆర్ అని ఆయన పేర్కొన్నారు. నాడు కొన్ని పార్టీలు తెలంగాణ ఉద్యమంతో మోసాలు చేసి రాష్ట్రాన్ని రాకుండా చేసాయని అలాంటి తరుణంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే ధ్యేయంగా పట్టువదలని విక్రమార్కుడిలా డిల్లీ పెద్దల మెడలు వచ్చి అందరికి సహకారంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనుడు కేసిఆర్ అని ఆయన గుర్తు చేశారు. నాడు నవంబర్ 29 రోజున తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అమరణ నిరాహార దీక్ష చేయడంతో ప్రతి సంవత్సరం నవంబర్ 29న దీక్షా దివాస్‌గా ఘనంగా



జరుపుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, వైస్‌ఎంపిపి గందె శ్రీలత, శ్రీనివాస్‌గుప్తా, పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి కోటిలింగాచారి, క్లస్టర్ ఇన్‌చార్జిలు మోహన్‌రెడ్డి, శివాజీ, ప్రతాప్‌సింగ్, సర్పంచ్‌లు మోహన్‌రెడ్డి, రత్నాకర్‌రావు, అమరేందర్, ఎంపిటిసి జన్ను జయరావు, నల్లబెల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు ఖ్యాతం శ్రీనివాస్, అబ్జర్వర్ ఆకుల సాంబరావు, మాజీ ఎంపిటిసి వైనాల వీరస్వామి, నరహరి, రాంబాబు, శ్రీనివాస్, సుభాష్, బాలరాజు, హరీష్ తదితరులు పాల్గొన్నారు. దుగ్గొండిలో....

ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ ఉద్యమ కాలంలో దీక్షా దివాస్‌ను చేపట్టిన రోజును పురస్కరించుకొని మండలంలోని గిర్నిబావిలో టపాసులు పేల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసిఆర్ మొక్కవోని దీక్షను వల్లనే నేడు తెలంగాణ సాధించుకున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో మహ్మదాపురం సొసైటి చైర్మన్ ఊరటి మైపాల్‌రెడ్డి, తొగర్రాయి సర్పంచ్ ఒడేటి తిరుపతిరెడ్డి, ఉపసర్పంచ్ తుమ్మలపల్లి మహేందర్, నాయకులు పల్లాటి కేశవరెడ్డి, బూసాని రమేష్, రామారావు, శ్రీనివాస్, రాంధన్, రఘు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం-యూత్ కాంగ్రెస్ నాయకులు

నెక్కొండ, నవంబర్ 29, ప్రభాతవార్త

దివంగత నేత కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ ఆర్ విగ్రహానికి యూత్ కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు బక్కి నరేష్ యూత్ కాంగ్రెస్ నెక్కొండ పట్టణ అధ్యక్షులు సింగం ప్రశాంత్ మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్య శ్రీ ఫీజు రియంబర్స్మెంట్, పావలా వడ్డీరుణాలు, రైతులకు రుణమాఫీ, ఉచిత కరెంట్, పేదోడి గుండెచప్పుడైనా డాక్టర్ వైయస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నాయకునీ విగ్రహానికి పెట్రోల్ పోసి నిప్పుపెట్టిన తెరాస నాయకులను అరెస్ట్ చేసి శిక్షించాలన్నారు. పెట్రోల్‌తో వైఎస్ఆర్ విగ్రహం కాల్చిన నాయకులు వీడియోలో వారి మొహాలు కనబడుతున్న వారిని అరెస్ట్ చేయకపోవడం బాధాకరమన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసే పనిలో తెరాస నాయకులు ఉన్నారు. అభివృద్ధిని మరిచి గుండా



రాజకీయాలను చేస్తున్న విషయాన్ని నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో తెరాస పార్టీనీ బొంద పెట్టడం కాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు జాటోతు భిక్షపతి, నెక్కొండ మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బోడ ప్రవీణ్ కుమార్, నాయకులు సప్పిడి సాగర్, అనుముల సధాకర్, సప్పిడి శ్యామ్, దేవేందర్, కేశవులు, బూరుగు సధాకర్, అజయ్, దాసరి యాకయ్య, పాల్గొన్నారు.

## స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులకు చైల్డ్‌లైన్ 1098పైన్న ట్రెనింగ్ కార్యక్రమం

నెక్కొండ, నవంబర్ 29, ప్రభాతవార్త

నెక్కొండ మండలంలోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మంగళవారం ఎంఈవో రత్నమాల అధ్యక్షతన మండలంలో ఉన్నటువంటి స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులకు చైల్డ్‌లైన్ 1098 పైన ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కో ఆర్డినేటర్ వీరబాబు పాల్గొని ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం 2009 పైన మరియు బాలల న్యాయ చట్టం 2015 పైన ఉపాధ్యాయులకు ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా 0 నుండి 18 సంవత్సరాలలోపు ఉన్నటువంటి బాలబాలకల కొసం చైల్డ్ లైన్ 24 గంటలు పని చేస్తుందని వివరించారు. పిల్లలకు నాలుగు రకాల హక్కులు




కలవని అవి జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చె ందేహక్కు, భాగస్వామ్యపు హక్కు వారి హక్కులకు భంగం కలిగినట్లు తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సమాచారం అందించి వారి రక్షణకు పాటుపడాలని చెప్పారు. బాల బాలికలకు కవచంగా చైల్డ్ హెల్ప్ లైన్ 24 గంటలు ఏడు రోజులు పని చేస్తుందని ఏ సమయంలోనైనా ఎక్కడి నుంచైనా మీరు కాల్ చేసి సేవలు కోరవచ్చని చెప్పారు. ఎంఈఓ రత్నమాల మాట్లాడుతూ చైల్డ్ లైన్ వారు 24 గంటలు పని చేస్తున్నారని ఇప్పటివరకు మన మండలంలో ఎవరైనా స్కూల్ డ్రాప్ అవుట్, చైల్డ్ లేబర్‌గా మారితే చైల్డ్ లైన్ వారి దృష్టికి వచ్చిన వెంటనే వారు రీజైనింగ్ చేస్తున్నారని కావున వారి సేవలు కూడా అందరూ ఉపయోగించుకోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ మండల కో ఆర్డినేటర్ రమేష్, మండల్ నోడల్ ఆఫీసర్, మండలంలో ఉన్నటువంటి ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## శాస్త్ర సాంకేతిక రంగాల్లో విద్యార్థులు రాణించాలి

నల్లబెల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త

బాలికలు కష్టపడి ఇష్టంగా చదువుకోవడంతో పాటు శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించాలని నల్లబెల్లి జిల్లా పరిషత్ సెకండరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ కాంప్లెక్స్ నోడల్ అధికారి ఏ.రామస్వామి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల విద్యాలయానికి చెందిన ముగ్గురుబాలికలు ఇటీవల జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చకుముఖి సైన్స్ సంబరాల్లో జిల్లా స్థాయిలో తెలుగు విభాగంలో ప్రథమ స్థానం పొందడంతో ఆ బాలికలకు దళిత విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో మంగళవారం సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మూఢ నమ్మకాల నిర్మూళన, అంటరానితనం అస్పృశ్యత రూపుమాపడంతో పాటు సైన్స్‌పై ప్రతి బాలిక పట్టు సాధించాలని ఆయన సూచించారు. అనంతరం ఆ విద్యార్థులకు శాలువా కప్పి ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు బట్టు సాంబయ్యను వక్తలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు మండల కార్యదర్శి, దామ సాంబయ్య, సిఆర్‌పి రవి, అనగారిని వర్గాల ఐక్యవేదిక జాతీయ అద్యక్షులు పరికి కోర్నెల్, ఉపాధ్యాయ సిబ్బంది, బాలికలు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్ల సమస్యలను పరిష్కరించాలి



నర్సంపేట, నవంబర్ 29, ప్రభాతవార్త

సీనియర్ సిటిజనుల సమస్యలను పరిష్కరించాలని ఆర్డీవోకు వినతిపత్రం అందించారు. మంగళవారం నర్సంపేట రెవెన్యూ డివిజనల (ఆర్‌డీవో) అధికారి నర్సంపేటకు నూతనంగా వచ్చిన సందర్భములో మర్యాదపూర్వకంగా వయోవృద్ధుల సంఘం నర్సంపేట వీరిని కలిసి వయోవృద్ధుల సమస్యలు మరియు సంఘంలోని సభ్యుల సమస్యల పరిష్కారానికి సహాయ సహకారం అందించాలని సభ్యులంతా కోరడమైనది. దీనికి ఆర్డీవో శ్రీనివాసులు స్పందించి హృదయపూర్వకంగా వయోవృద్ధులకు తప్పక సహయ సహకారాలు ఎల్లవేళలలో అందిస్తామనీ చెప్పడం, సభ్యులందరూ హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లా మనోహర్‌రెడ్డి, ఎంవీ రామారావు, ఎం.లక్ష్మణ్, కొదాటి వీరస్వామి, దొంతి రాజిరెడ్డి, పొగుళ్ళ భూపాల్ రెడ్డి, వడ్లకొండ సాంబయ్య గౌడ్, ఒంటేరు మల్లయ్య, సిహెచ్.సత్యం, పి.వెంకటేశ్వర్లు, బొట్ల కేదారి తదితరులు పాల్గొన్నారు.

## తొలి మెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నల్లబెల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త

చదువుల్లో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపించి వారికి పలు పాఠ్యాంశాలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పించి తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని రేలకుంట నందిగామ, ప్రాథమిక పాఠశాలలో పాటు నందిగామ జిల్లా పరిషత్ సెకండరి పాఠశాల, మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా తరగతి గదుల పరిశీలన పాఠ్యబోధన విధానం పాఠ్యప్రణాళికలను పరిశీలించి అనంతరం ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు బోధనలో మెలుకువలు పాటిస్తూ తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ముఖ్య భూమిక పోషించాలని ఆయన ఆదేశించారు. విద్యార్థులు కనీస అభ్యాసన సామార్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అనంతరం మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికరమైన ఆహారాన్ని మెనూ ప్రకారం అందించాలని లేని పక్షంలో మధ్యాహ్నభోజన నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధానోపాధ్యాయులు శారధ, యాకుబ్‌రెడ్డి, ప్రమీల, విజయలక్ష్మి, ఉపాధ్యాయ , సీఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ మావోయిస్టు పార్టీ మిలిషియా సభ్యులు అరెస్టు

## విలేకరుల సమావేశంలో ఏఎస్పీ అశోక్ కుమార్

*ఏటూర్‌నాగారం, నవంబర్ 29, ప్రభాతవార్త:*

ప్రభుత్వ నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ మిలిషియా సభ్యులను అరెస్టు చేసినట్లు ఏఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. స్థానిక ఏఎస్పీ కార్యాలయంలలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఎస్పీ మాట్లాడుతూ వెంకటాపురం మండలం, ముత్తారం క్రాస్ రోడ్డు వద్ద సోమవారం సీతారాంపురం మరియు కలిపాక గ్రామాలకు చెందిన సీపీఐ మావోయిస్టు పార్టీ మిలీషియా సభ్యులను వెంకటాపురం సభ్యులు అరెస్టు చేసినట్లు తెలిపారు. అరెస్టుఅయిన వారిలో కుర్సం రాంబాబు తండ్రి కన్నయ్య, బడిసె బాలరాజు తండ్రి నీలయ్య, కుంజా శంకర్ తండ్రి లింగయ్య, కుర్సం మల్లయ్య తండ్రి రామయ్య, గట్టుపల్లి రాంబాబు తండ్రి నర్సయ్య, కోడం సత్యం తండ్రి గురవయ్యలను అరెస్టు చేసినట్లు తెలిపారు. మావోయిస్టు పార్టీకి సహాయ సహకారాలు అందిస్తూ మిలీషియా సభ్యులుగా పదోన్నతి పొంది పార్టీ కోసం పని చేస్తూ వెంకటాపురం, వాజేడు ఏరియా కమిటీ సెక్రటరీ సుధాకర్ అన్నను తరచూ కలిసి అతను చెప్పిన పనులు చేస్తున్నారని గత వారం రోజుల క్రితం సుధాకర్ అన్న ఆదేశాల మేరకు వారు ఆరుగురు కలిసి ఛత్తీష్‌ఘడ్ రాష్ట్రంలోని ఉట్లవల్లి అటవీ ప్రాంతానికి వెళ్లగా, మావోయిస్టు పార్టీ అగ్ర నాయకులు దళ సభ్యులు మరియు కొంత మంది మిలిషియా సభ్యులు ఉండగా, అగ్ర నాయకుల ఆదేశాల మేరకు ఆ ఆరుగురికి డిసెంబర్ మొదటి వారంలో నిర్వహించే పీఎల్‌జీఏ వారోత్సవాలకు సంబంధించిన కొన్ని కరపత్రాలను ఇచ్చి ఆలుబాక సమీపంలోని రోడ్డు మీద వేయమని చెప్పగా, వారు ఆరుగురు కరపత్రాలను సోమవారం ముత్తారం క్రాస్ రోడ్డు సమీపంలోకి వచ్చే సరికి వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులను చూసి వారు భయంతో పారిపోవడానికి ప్రయత్నించడం జరిగిందని వారిని పట్టుకొని విచారించగా పలు రకాల చట్ట వ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొన్నట్లు వివరించడం జరిగిందని తెలిపారు. వారి వద్ద నుంచి మావోయిస్టులకు సంబంధించిన కరపత్రాలనుస్వాధీనం చేసుకొని కోర్టుకు హాజరు ప రిచి రిమాండ్‌కు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ నిషేధిక సీపీఐ మావోయిస్టు పార్టీకి సహకరించవద్దని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడవద్దని ఈ సందర్భంగా ఏఎస్పీ సూచించారు. ఏజెన్సీ గ్రామాలలో అమాయక గిరిజనులను బలవంతంగా నేరాలకు పాల్పడే విధంగా వారిని ప్రోత్సహిస్తూ వారి జీవితాలను నక్సల్స్ నాశనం చేస్తున్నారని తెలిపారు. నక్సల్స్ ఎ ప్పుడూ ఆదివాసీల ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ వారి సొంత ( పయోజనాల కోసం వారిని ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో వెంకటాపురం సీఐ శివ ప్రసాద్, ఎ స్ఐ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మ జ్యోతిబాపూలే గొప్ప సంఘ సంస్కర్త

## స్వేచ్ఛ సమానత్వంకై పోరాడిన మహనీయుడు

## ములుగులో బీసీ భవనం ఏర్పాటు చేయాలి

## ఎన్‌బిసీడబ్ల్యుఎస్ జిల్లా కన్వీనర్ పెట్టెం రాజు

*ములుగు, నవంబర్ 29, ప్రభాతవార్త :*

సాంఘిక దురాచారాలను రూపుమాపి స్వేచ్ఛ సమానత్వం కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త, మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా కన్వీనర్ పెట్టెం రాజు అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో జ్యోతిబాపూలే 132వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి రాజుతో పాటు జిల్లా కో కన్వీనర్లు తిప్పని కృష్ణ గౌడ్, కొనుపుల సంపత్ కుమార్‌లు పాల్గొని నివాళులర్పించి ఉత్స వాలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యకు గల ప్రాముఖ్యతను దేశం నలుమూలల చాటి చెప్పి విద్యార్థుల భవిష్యత్తుకు సువర్ణ బాటలు వేశాడని తెలపారు. భారతదేశంలో మొట్టమొదటిసారిగా సత్యశోధక్ సమాజ్ అనే ఒక సామాజిక సంస్కరణ ఉద్యమ సంస్థను స్థాపించారని, దీనివల్ల అణగారిన పీడిత వర్గాల కోసం పోరాటం మొదలు పెట్టారు. సాంఘిక దురాచారాలను రూపుమాపారని, నాగరికత అంటే ఏంటో ఆ రోజుల్లోనే ఆయన నిరూపించారని తెలిపారు. మనుషులంతా ఒక్కటేనని, అందురు సమానవత ్వంతో బ్రతకాలని, మానవత విలువలతో కూడిన సౌభ్రాతృత్వాన్ని అలవరుచుకోవాలని అన్నారు. జ్యోతిబాపూలే ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ఆయన స్ఫూర్తితో ముందుకు పోవాలని అన్నారు. జిల్లా కేంద్రంలో బీసీ భవనం ఏర్పాటు చేయాలని, జిల్లా యంత్రాంగం, రాజకీయ నాయకులు, అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. బీసీలు అందరు సమైక్యంగా ఉండాలని, తమ హక్కుల సాధనకోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు బియ్యాల రవీందర్, మునుకుంట్ల మహేష్, సొదరి శ్రీకాంత్, గొట్టె రమేష్, లింగాల పూర్ణ చందర్, దూలం కుమార స్వామి, మద్ది రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# పీపీసి కేంద్రాల కోసం త్రి సభ్య కమిటీ

## రైతుకు మిల్లర్‌కు నష్టనివారణ కోసమే కమిటీ

## అసోసియేషన్ అధ్యక్షులు కాట్రగడ్డ సతీష్ కుమార్

## అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు బాదం ప్రవీణ్

*ములుగు, నవంబర్ 29, ప్రభాతవార్త :*

పీపీసీ కేంద్రాల తనిఖీ కోసం త్రి సభ్య కమిటీని ఏర్పాటు చేసినట్లు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు కాట్రగడ్డ సతీష్ కుమార్, గౌరవ అధ్యక్షులు బాదం ప్రవీణ్ లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల నుండి ధాన్యం కొనుగోలు తీసుకునే వారికి తగిన సలహాలు సూచనలు ఈ కమిటీ ఇచ్చి అటు రైతుకు ఇటు మిల్లర్లకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూస్తారని వారు పేర్కొన్నారు. ధాన్యం కోనుగోలు కేంద్రాల నుండి వచ్చే ధాన్యం రైస్ మిల్లుల వద్ద దిగుమతి చేసుకునే సమయంలో రైతులకు ధాన్యంలో ఎలాంటి కోత పెట్టవద్దనే లక్ష్యంతో కమిటీ ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కమిటీలో ముగ్గురు వ్యక్తులు ఉంటారని మొత్తం ఏడు కమిటీలో 21 మందితో ఏర్పాటు చేసినట్లు వారు అన్నారు. ఈ త్రి సభ్య కమిటీ నిరంతరం మిల్లుల వద్ద రైతులకు, మిల్లు యజమానులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటారని ఆయన వివరించారు. మొత్తం ఏడు త్రి సభ్య కమిటీల్లో 1వ కమిటీలో బాదం ప్రవీణ్, ఎలగందుల మోహన్, ఈదునూరి వెంకటపాపి రెడ్డి 2వ కమిటీలో నల్లబెల్లి దేవేందర్ రావు, రామిని శ్రావణ్ కుమార్, యాద రామయ్య 3వ కమిటీలో కోదాటి లక్ష్మణ్ రావు, ఏడాకుల చంద్రశేఖర్ రెడ్డి, కాసిడి సుదర్శన్ 4వ కమిటీలో కొమురవెల్లి హరినాథ్, ఒల్లాల అనిల్ కుమార్, ఎండుగ సుధాకర్ రావు 5వ కమిటీలో గోపు వాసుదేవ రెడ్డి, కాట్రగడ్డ సుధీర్ కుమార్, వి.ఎన్ రెడ్డి 6వ కమిటీలో ఆరె విజెందర్, రేపాల సత్యానా రాయణ, శాగంటి సూర్యతేజ 7వ కమిటీలో ఎమ్డీ. రజాక్, ఆరె రమేష్, బాదం అనిల్ కుమార్‌లు కమిటీ సభ్యులు నియమించినట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సతీష్ కుమార్ తెలిపారు.

# అగ్ని బాధితులకు అండగా శ్రీరామ కృష్ణ సేవా ట్రస్టు

*ములుగు, నవంబర్ 29, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా కేంద్రంలోని సర్వాపురం గ్రామ పంచాయతీ జగ్గన్నగూడెం గ్రామంలో విద్యుత్ ఘాతుకానికి నిరుపేద కుటుంబానికి చెందిన పెనుక వెంకటయ్య పూరి గుడిసె కాలిపోయింది. నిరాశ్రయులు అయి తీవ్ర ఇబ్బందులు పడుతుండటంతో స్థానిక సర్పంచ్ దబ్బకట్ల రవి శ్రీ రామకృష్ణ సేవా ట్రస్టు కు సమాచారం ఇవ్వడంతో స్పందించిన ట్రస్టు చైర్మన్ బాడిశ నాగ రమేశ్ అగ్నిప్రమాద బాధితులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు బాడిశ నవీన్, బాడిశ ఆది నారాయణ, మునిగెల మహేష్, ఇందారపు రమేష్, ముంచర్ల నరహరి, కొమర ం రవి, బోడ ప్రవీణ్, కనుకుంట్ల నాగరాజు, గ్రామస్తులు గుండె బోయిన రవి గౌడ్, ఈక కుమార్, లక్ష్మీ, సారమ్మ పాల్గొన్నారు.






# వైఎస్ఆర్ విగ్రహానికి నిప్పు పెడతారా

## మాజీ సర్పంచ్ మహ్మద్ రహీమొద్దీన్

*వెంకటాపూర్, నవంబర్ 29, ప్రభాతవార్త :*

మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ విగ్రహానికి టిఆర్ఎస్ నేతలు నిప్పు పెట్టడం సిగ్గుమాలిన చర్య అని వెంకటాపూర్ మాజీ సర్పంచ్ మహ్మద్ రహీమొద్దీన్ అన్నారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో పథకాలను అమలుచేసి పేద ప్రజల్లో గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వైఎస్ఆర్ విగ్రహానికి నిప్పు పెట్టడం టిఆర్ఎస్ నేతలకు తగదని ఆయన తెలిపారు.

# నిజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవాల సమ్మేళనం

## రజాకార్ల పాలనలో ప్రజలకు చిత్రహింసలు

## ప్రముఖ వక్త రాంపల్లి మల్లికార్జున్

*ములుగు, నవంబర్ 29, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ ఫంక్షన్ హాలులో నిజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవాల ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థుల యువ సమ్మేళనం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి



ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ వక్త రాంపల్లి మల్లికార్జు న్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో ఆనాటి తెలంగాణ సమాజం అనేక చిత్రహింసలు గురికావడం జరిగిందని అన్నారు. తెలంగాణలోని మహిళలపై అనేక ఆకృత్యాలు, దాడులు, అవమానాలు క్రూరమైన చిత్రహింసలు జరిగాయని తెలిపారు. నిజాం ప్రభువును ఎదిరించి ఎందరో తమ ప్రాణాలను కోల్పో యారని వారి త్యాగాల ఫలితమే పూర్తి స్వాతంత్ర్యం వచ్చిందని పేర్కొన్నా రు. పాశం రాజిరెడ్డి మాట్లాడుతూ మన దేశంలో 70 శాతం పైగా యువత ఉందని, ఏ దేశ భవిష్యత్తు అయినా యువతీ యువకుల చేతుల్లో భద్రంగా ఉంటుందని, వ్యక్తిగత విషయాల కంటే దేశం పట్ల యువతీ యువకులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ఉత్సవ సమితి అధ్యక్షులు మందల రమణారెడ్డి అధ్యక్షతన వహించగా రాష్ట్రీయ స్వయం సేవక సంఘ ప్రాంత గో సేవా ప్రముఖ్ జగన్మోహన్ వరంగల్ విభాగ్ కార్యనిర్వాహకుడు పెద్దిరెడ్డి మల్లారెడ్డి, భూపాలపల్లి జిల్లా కార్యనిర్వాహకులు బుర్ర సదయ్య, ఉత్సవ సమితి కార్యదర్శి దుర్గం సూరయ్య, సహ సంయోజకులు ముక్కు సుబ్బారెడ్డి, చల్లగురుగుల మల్లయ్య, కొండి సాంబశివ, పోరిక ధరంసింగ్, సుతారి సతీష్, వనవాసీ కళ్యాణ పరిషత్ జిల్లా కార్యదర్శి 600 మంది ఇంటర్, డిగ్రీ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు యువకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

## సీ ఫారం అందజేత నుండి మినహాయింపు

## మిల్లర్లకు 2 శాతం సిఎస్టీ బకాయి రద్దు

## హర్షం వ్యక్తం చేసిన రైస్ మిల్లర్ల అసోసియేషన్

*ములుగు, నవంబర్ 29, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా కేంద్రంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో రాష్ట్ర రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు గంప నాగేందర్ పిలుపు మేరకు రైస్ మిల్లర్ల సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు కాట్రగడ్డ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో సిఎం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సి ఫారం అందజేత నుండి ఎగుమతి దారులకు మినహాయింపు, రెండు శాతం సిఎస్‌టి బకాయింపు ఇచ్చినందుకు హర్షం వ్యక్తం చేస్తూ తాము కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగిందని అన్నారు. రైస్ మిల్లర్ల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన ఈ పనికి తామంతా రుణపడి ఉంటామని తెలిపారు.

# మట్టి పోసారు... వదిలేసారు..!

## బిటి వేయడానికి ఎంతకాలమో?... దుమ్ము రేపుతున్న వాహనాలు



**గూడూరు, నవంబర్ 29, ప్రభాతవార్త**

రోడ్ల నిర్మాణంలో నిర్లక్ష్యానికి ఇదొక తార్కాణంగా చెప్పవచ్చు. చేయాల్సిన పనిని సకాలంలో పూర్తి చేయకుండా దశల వారీగా చేస్తూ ప్రజలను ఇబ్బందులు కలిగించడంలో అధికారులకు, కాంట్రాక్టర్లకు పరిపాటిగా మారిపోయింది. అవసరమున్న పనులు పూర్తి చేసి అప్పగించేందుకు అంచనా పట్టికల ప్రకారం ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా పనులు జరిగే దగ్గర మాత్రం నత్తలను తలపించేలా చేస్తూ అసౌకర్యాలకు గురిచేస్తున్నారు. ఒప్పుకునన పనులు పూర్తి చేయడంలో కాంట్రాక్టర్లు చూపుతున్న నిర్లక్ష్యాన్ని అధికారులు కూడా పట్టించుకోని పరిస్థితిలో ప్రజలకు మాత్రం తిప్పలు తప్పడం లేదు. గూడూరు- కేసముద్రం మండల కే ంద్రాలను కలుపుతూ ఉన్న ఆర్అండ్బి రహదారిపై గూడూరు సమీపంలో నూతనంగా బాక్స్ కల ్వర్టు నిర్మాణం కొరకు ప్రభుత్వం రెండేళ్ల క్రితం రూ.35 లక్షలు మంజూరు చేసింది. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ తొలుత కల్వర్టు నిర్మాణ పనిని వేగవంతంగానే పూర్తి చేసినప్పటికీ చివరి దశలో అందుకు భిన్నంగా పరిస ్థితి మారింది. పనుల కొనసాగింపులో భాగంగా కల్వర్టుకు ఇరువైపులా రోడ్డును కలుపుతూ చేపట్టాల్సిన రోడ్డు నిర్మాణంలో జాప్యం జరిగింది. దీనిపై మార్చి మాసంలో 'వార్త' కథనాలను ప్రచురించిన క్రమంలో ఎట్టకేలకు జూన్ మాసంలో కల్వర్టుకు ఇరువైపులా రోడ్డుపై ఉన్న బిటిని తొలిగించి మొరం పోసి వదిలేసారు. అప్పటివరకు ఆ పక్కనే తాత్కాలికంగా నిర్మించిన డైవర్షన్రోడ్డు ద్వారా కొనసాగిన వాహనాల రాకపోకలను కల్వర్టు మీదుగా పునరుద్దరించారు. అయితే బిటి వేయకుండా మట్టిలాంటి మొరం పోయడం వల్ల వర్షాలు కురిసినప్పుడు ఈ మార ్గంలో వివిధ వాహనాలపై వెళ్లే ప్రయాణీకులు ఈ కల్వర్టు వద్ద పడ్డ భాధలు వర్ణనాతీతంగా మారిన క్రమంలో ఆ సమయంలో కూడా జూలై 13న 'కోతకు గురవుతున్న కల్వర్టు రోడ్డు' శీర్షికన 'వార్త' కథనాన్ని ప్రచురించింది. దీంతో వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత ఇటీవల ఇక్కడ మళ్లీ మొరాన్నే తెప్పించి పోయించారు. దీంతో వాహనాలు వెళ్లినప్పుడల్లా దుమ్ము రేగి పాదచారులు, వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. తీసేసిన పాత బిటి స్థానంలో కొత్తగా మళ్లీ బిటి వేయకుండా మరోసారి జాప్యం చేసే పరిస్థితి నెలకొని ఉంది. నూతనంగా నిర్మించిన కల్వర్టు వద్ద వెంటనే బిటి పనులు చేపట్టి వాహనదారులు అసౌకర్యానికి గురికాకుండా చూడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సదరం ధృవీకరణ పత్రాల జారీలో పారదర్శకంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ కె. శశాంక



**మహబూబాబాద్, నవంబర్ 29, ప్రభాతవార్త:**

జిల్లా వ్యాప్తంగా సదరం ధృవీకరణ పత్రాల జారీలో పారదర్శకంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సదరం క్యాంపుల నిర్వహణ తీరుపై, స్లాట్ బుకింగ్పై జిల్లా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్తో కలిసి సంబంధిత అధికారులతో సమగ్రంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సదరం క్యాంపుల కోసం కావల్సిన సామాగ్రిని, సిబ్బందిని ఏర్పాటుచేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులకు సూచించారు. రెన్యువల్స్కు ప్రతి నెల ప్రత్యేక క్యాంపులు ఏర్పాటుచేయాలని, వైద్యులను సదరం క్యాంపులకు పనిచేసేవారిని ప్రత్యేకంగా నియమించాలని నివేదిక ఇవ్వాలన్నారు. ప్రస్తుతం ఉన్న సదరం రెన్యువల్స్ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రెన్యువల్ కాని సదరం ధృవీకరణ పత్రాలకు డిసెంబర్, జనవరి మాసాలలో నెలకు రెండు క్యాంపుల చొప్పున నాలుగు క్యాంపులు ఏర్పాటుచేసి రెన్యువల్ చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి సన్యాసయ్య, జిల్లా ప్రభుత్వాసుపత్రి పర్యవేక్షకులు శ్రీనివాస్, వెంకటరమణ, చంద్ర శేఖర్, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులు స్వయంకృషితో ఎదగాలి

## జడ్పీచైర్మన్ పాగాల సంపత్రెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

నిరుద్యోగ అభ్యర్థులు వివిధ పథకాలను ఎంచుకుని స్వయంకృషితో ఎదగాలని జడ్పీచైర్మన్ పాగాల సంపత్రెడ్డి కోరారు. జనగామ జిల్లా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ప్రధానమంత్రి ఉపాధికల్పన పథకంపై నిరుద్యోగులకు అవగాహన సదస్సు నఇర్వహించారు. ఈ సదస్సుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు వందమంది అభ్యర్థులు హాజరై పథకం యొక్క వివరాలు, వివిధ రంగాలలో గల ఉపాధి అంశాల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీచైర్మన్ పాగాల సంపత్రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ అభ్యర్థులు వివిధ పథకాలను ఎంచుకుని స్వయంకృషితో ఎదగాలని కోరారు. ప్రభుత్వం ద్వారా సబ్సిడీ, బ్యాంకుల ఆర్థికసాయంతో యూనిట్లు నిలుపుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానమంత్రి ఉపాధి పథకం మార్గదర్శకాలు, వివిధ ప్రాజెక్టులకు సంబంధించి అవకాశాలు, విజయగాథలు తదితర అంశాలపై



జిల్లా పరిశ్రమల అధికారి కె.రమేష్ వివరించారు. మరిన్ని వివరాలకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని జిల్లా పరిశ్రమల కేంద్రం రూమ్ నెంబర్ (ఎస్18)లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీఐబీ రీజినల్ మేనేజర్ అశోక్కుమార్, లీడ్ బ్యాంక్ అధికారి శ్రీధర్, ఎస్బీఐ శిరీష, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ వెంకన్న, బీసీ డెవలప్మెంట్ అధికారి రవీందర్, మెప్మా పీడీ హర్షవర్ధన్, డిక్కి కోఆర్డినేటర్ రాజేశ్వరి, జనగామ మండలపరిషత్ అధ్యక్షులు కళింగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎల్లవేళలా సేవలందించడానికి అందుబాటులో ఉండాలి

## జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్



**మహబూబాబాద్, నవంబర్ 29, ప్రభాతవార్త:**

జిల్లా వ్యాప్తంగా అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయంలో అక్టోబర్ నెలలో బాధ్యతగా విధులు నిర్వహించి ప్రతిభ కనబర్చిన పోలీసు అధికారులకు, సిబ్బందికి ప్రోత్సాహక బహుమతులతో పాటు రివార్డ్సు, సేవా పతకాలు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రజల కోసం అంకిత భావంతో విధులు నిర్వహించాలని, అలాంటి అధికారులకు ఖచ్చితంగా గుర్తింపు వస్తుందన్నారు. అదేవిధంగా నిరంతరం శ్రమిస్తూ ప్రజలకు పూర్తి రక్షణ భద్రత కల్పించేందుకు తగు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బందులు, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో హత్యలను పునరావృతం చేస్తున్న టిఆర్ఎస్



**నర్సంపేట, నవంబర్ 29, ప్రభాతవార్త**

ఎన్నో ఏళ్లుగా ప్రశాంత వాతావరణంలో జీవనం గడుపుతున్న నర్సంపేట ప్రాంతంలో తిరిగి టిఆర్ఎస్ నాయకులు హత్యలు, దాడులను పునరావృతం చేస్తున్నారని నెక్కొండ మాజీ ఎంపిపి, బిజెపి నాయకుడు గటిక అజయ్కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కన్వీనర్ ఒడ్డెపెల్లి నర్సింహరాములు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అజయ్కుమార్ మాట్లాడుతూ అధికార పార్టీ ఎనిమిదేండ్ల నుంచి ప్రజల తప్పుదోవ పట్టిస్తూ అందిన కాడికి దోచుకుంటూ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తుందన్నారు. ఇంటి పన్నులు, నల్లా పన్నులు, కరెంటు బిల్లులు, రిజిస్ట్రేషన్ ఫీజులు పెంచి దోచుకోవడమే తప్పా గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదన్నారు. నర్సంపేట డివిజన్లోని టిఆర్ఎస్ నాయకుల ఆస్తులు వందల కోట్లు పెరిగాయన్నారు. ప్రతిపక్షాలుగా ప్రజలను చేతన్యం చేయడంలో భాగంగా ప్రసంగాలు చేస్తే అలాంటి ప్రసంగాలను జీర్ణించుకోలేక బస్సులకు నిప్పు పెట్టడం రాళ్ల దాడి చేసి పంచాలని చూడటం విడ్డూరంగా ఉందన్నారు. టిఆర్ఎస్ నాయకులు హింసను ప్రోత్సహిస్తున్నారని వీరి ప్రవర్తనను చూసి ప్రజలు చీదరించుకుంటున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా ఎక్కడైనా తిరిగే హక్కు ఉందని భావ ప్రకటణ స్వేచ్ఛ ఉందని ఇలాంటి స్వేచ్ఛను హరించే హక్కును టిఆర్ఎస్ ప్రభుత్వం అడ్డుకోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా టిఆర్ఎస్ నాయకులు తమ పద్ధతులు మార్చుకొని ప్రజాస్వామ్య పరిరక్షణకు కట్టుబడి రాజకీయం చేయాలే తప్పా దాడులు చేయడం సరికాదన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కంబంపాటి ప్రతాప్, పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్, మండల అధ్యక్షులు కొత్తపెల్లి శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొంపెల్లి రాజు, అంబాల రాంగోపాల్గౌడ్, మహిళా నాయకులురాల్లు చింతం విజయరాణి, మామిడాల హైమావతి, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు విజేందర్యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెంచాల సతీష్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పై విద్యార్థులకు అవగాహన

## హసన్పర్తి ఇన్సె పెక్టర్ ఆర్.నరెందర్

**వరంగల్ క్రైమ్ నవంబర్ 29ప్రభాతవార్త:**

చట్టాలపై విద్యార్ధి దశ నుండే విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని హసన్ పర్తి ఇన్స్పెక్టర్ ఆర్. నరేందర్ అన్నారు. మంగళవారం స్టేషన్ పరిధిలో పాఠశాల విద్యార్థులతో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సమాజంలో ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలపై ఆన్లైన్ మోసాలు జరిగే విధానాలపై వివరించారు. స్థగానికంగా ఎలాంటి ఆవాంఛ నీయమైన ఘటనలు జరిగితే వంద నెంబర్ కు డయల్ చేయాలనీ సూచించారు. చట్టాల గురించి చట్టా పరిధి అవగతం చేసుకోవాలని చిన్నప్పటినుండి ఇష్టంతో కష్టపడి, చదివితే ఉన్నత శిఖరాలు చేరుకోవాచ్చుని అన్నారు. సామాజిక మాధ్యామల పై పట్టు పెంచుకుని ప్రపంచ దేశల్లో జరిగే వాస్తవలను గ్రహించాలని జెనరల్ జ్ఞానం పెంచుకోవాలని తెలిపారు. తమ తల్లిదండ్రులు పాఠశాలకు తీసుకువచ్చే క్రమంలో సీట్ బెల్ట్,హెల్మెట్ ధరించే విధంగా సూచనలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు ఎస్సై భరత్ స్టేషన్సిబ్బంది పాల్గొన్నారు.

# ఎక్సలెన్స్ అవార్డు గ్రహిత అన్వేష్గౌడ్

**నల్లబెల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త**

మండలంలోని శనిగరం గ్రామానికి చెందిన అనంతుల అన్వేష్గౌడ్ను ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపిక చేసి ఆ అవార్డును అందించినట్లు మాజీ మంత్రి డాక్టర్ విజయరామారావు పేర్కొన్నారు. తెలంగాణ భారతీయ జనతా పార్టీ మెడికల్ సెల్ ఆధ్వర్యంలో మెడికల్ ఎక్సలెన్స్ అవార్డుకు అన్వేష్గౌడ్ను ఎంపిక చేసి భగవాన్ దన్వంతరి సెలబ్రేషన్లో భాగంగా ఈ అవార్డును హైదరాబాద్లోని డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జి భవన్లో అవార్డును అందించడం జరిగిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ అవార్డుకు తనను ఎంపిక చేయడానికి సహకరించిన సంబందిత నిర్వాహకులకు అన్వేష్గౌడ్



కృతజ్ఞతలు తెలియజేశారు.

# శిథిలావస్థలో గ్రామపంచాయతీలు...!

## అద్దె భవనాల్లో పలు గ్రామపంచాయతీ విదులు పట్టించుకోని అధికారులు,నాయకులు.





**నడికూడ,ప్రభాతవార్త:**
నడికూడ మండలంలోని పలు గ్రామాల్లో గ్రామపంచాయతీ భవనాలు శిదిలావస్థలో ఉండగా కొన్ని పంచాయతీలకు భవనాలు లేక అద్దె భవనాల్లో పాలనా విదులు కొనసాగుతున్నాయి. పలు గ్రామపంచాయతీ భవనాలు శిదిలావస్తలో ఉండడంతో గ్రామాల ప్రజలు పలు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. అరకొర గుదులతో పాలకులు గ్రామాధికారులు ప్రజలు కూడా ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో ప్రజలకు సుపరిపాలనా అందించాలంటే వసతులు ఉన్న భవనాలు అవసర ం.మండల పరిదిలో రెండు గ్రామాలలో కొత్త భవనాలు అత్యవసరముండగా ఉండి మరి కొన్ని గ్రామాల్లో శిదిలావస్థలో ఉన్న భవనాల్లో విదులు కొనసాగుతున్నాయి. దాదాపు మండంలోని సగం గ్రామాలలో కొత్త భవనాలు కావాల్సి ఉంది.మండలంలోని పులిగిల్ల గ్రామంలో గ్రామపంచాయతీ భవనం శిదిలమవగా అద్దె భవనంలోనే గ్రామపంచాయతీ కార్యాలయం ఏర్పాటు చేశారు.సర్వాపూర్ గ్రామంలో భవనం లేక ఒకే భవనంలో మూడు ప్రభుత్వ విదులు నిర్వహిస్తున్నారు.ప్రాథమిక పాఠశాల,అంగన్వాడి మరియు గ్రామపంచాయతీ విదులు ఒకే భవనంలో సాగిస్తున్నారు. అది కూడా శిదిలావస్థలోనే ఉంది. వీటితో పాటు మండలంలోని మరి కొన్ని గ్రామాల్లో నడికూడ, ధర్మారం, నర్సక్కపల్లి ఇంకా పలు గ్రామపంచాయతీ భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి. మండలం ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలయాల కోసం కొత్త భవనాల నిర్మాణాలకు చర్యలు తీసుకున్న వారే కరువయ్యారని ప్రజలు వాపోతున్నారు. అలాగే కొన్ని గ్రామపంచాయతీల్లో కనీస అవసరాలైన మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిదిలోని ఎన్నికైన ప్రజాప్రతినిదులు, గ్రామ అధికారులలో సగానికి పైగా మహిళా అధికారులు, పాలకులు ఉన్నారు.ఎవరైనా గ్రామ పంచాయతీకి మండల అధికారులు కాని జిల్లా అధికారులు కాని వస్తే వసతులు లేకపోవడంతో ఇబ ్బందులు పడాల్సి వస్తుంది.. మంచి పరిపాలనా కోసం నాయకులు, అధికారులు పట్టించుకొని మండంలో అవసరం ఉన్న గ్రామాలను గుర్తించి కొత్త భవనాలకు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**నడికూడ ఎంపిడిఓ వివరణ**
గ్రామపంచాయతీ భవనాల పరిస్థితిపై నడికూడ ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్‌ను వివరణ కోరగా మండలం ఏర్పడిన ప్రారంభంలోనే గ్రామపంచాయతీల కోసం కొత్త భవనాలకు ప్రపోజల్ పెట్టామని తెలిపారు.ప్రస్తుతం తప్పనిసరి కావల్సిన గ్రామాలు పులిగిల్ల, సర్వాపూర్, నడికూడ, దర్మారం వీటితో పాటు నర్సక్కపల్లి, చౌటుపర్తి, ముస్త్యాలపల్లి, నార్లాపూర్ గ్రామాల కోసం కూడా కొత్త భవనాలకు ప్రపోజల్స్ పంపడం జరిగిందన్నారు.

# వరంగల్ వార్త

## మంచినీటి పైప్ లైన్ ప్రారంభించిన స్థానిక కార్పోరేటర్



**పోచమ్మమైదాన్, నవంబర్ 29, ప్రభాతవార్త**
గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 22వ డివిజన్‌లోని 80 ఫీట్ రోడ్డు వద్ద గల పద్మాలయ సిమెంట్ దుకాణ సముదాయం నుంచి బీఎల్ఎన్ కేర్ పిల్లల ప్రైవేట్ఆస్పటల్ గల్లీ వరకు మంగళవారం స్థానిక డివిజన్ కార్పోరేటర్, డైనమికల్ లీడర్ బస్వరాజు కుమారస్వామి కొబ్బరికాయలు కొట్టి, మొట్టమొదట గడ్డపారతో మట్టిని తీసి మంచినీటి పైప్‌లైన్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యనాయకులు తౌటి శ్రీనివాస్, వర్క్ ఇన్స్పెక్టర్‌లు సుమంత్, విక్రమ్ స్థానిక నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా కార్మిక మహాసభను జయప్రదం చేయండి

### వరంగల్ జిల్లా కన్వీనర్ చిలువేరు రాజేందర్

**మామునూర్ నవంబర్ 29 ప్రభాతవార్త:**



కష్టం చేసి బ్రతుకుతున్న భవన నిర్మాణ కూలీల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీరని అన్యాయం చేస్తున్నా యని వరంగల్ జిల్లా కన్వీనర్ చిలువేరు రాజేందర్ అన్నారు. జిల్లా లోని కార్మికులు దృష్టి లోఉంచుకుని ప్రతి కార్మికుడు సభలో పాల్గొని జయప్రదం చేయాలని చిలువేరు రాజేందర్ పిలుపునిచ్చారు.

## ప్రయాణాల్లో ట్రాఫిక్ నియమాలు పాటించాలి

### వైద్య ఉద్యోగ సిబ్బందికి ట్రాఫిక్ పై అవగాహన సదస్సు

### వరంగల్ ట్రాఫిక్ ఇన్సెపెక్టర్ జి.బాబులాల్

**వరంగల్ క్రైమ్ నవంబర్ 29ప్రభాతవార్త:**
ఉద్యోగ రీత్యా ఉద్యోగానికి వచ్చిపోయే వాహనాలు నడిపే క్రమంలో ట్రాఫిక్ నియమాలు పాటించకుంటే అనార్థాలు జరిగే అవకాశాలు ఉంటాయని వరంగల్ ట్రాఫిక్ ఇన్సెపెక్టర్ జి.బాబులాల్ అన్నారు. మంగళవారం నగరంలో ఓ ప్రైవేట్ హస్పత్రిలో సుమారు 120 మంది హస్పటల్ సిబ్బందికి ట్రాఫిక్ నిమయాల పై అవగాహనా కల్పించారు. ఈ సందర్బంగా సిఐ మాట్లాడుతూ వాహనాలు నడిపే క్రమంలో హెల్మెట్ మాత్రమే కాకుండా వాహనానికి అవసరమయ్యే ధ్రువ పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని అనుకోకుండా ఎలాంటి ప్రమాదం జరిగినా ఇన్సూనెన్స్ తో పాటు నష్టాలను అతిక్రమించ వచ్చని అన్నారు. ట్రిపుల్ డ్రైవింగ్ మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడబటం చట్ట రీత్యా నేరమని ఆలా పట్టుబడితే ఫెనాల్టీలతో పాటు కేసులు నమోదు అయ్యె అవకాశం ఉందని తెలిపారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ ఎస్సై రాజబాబు, హస్పటల్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్లు పోల నటరాజ్, భాస్కర్, డా.మోహన్‌రావు, ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ శ్రీకాంత్ రెడ్డి తదితర సిబ్బంది పాల్గొన్నారు.



## మాణిక్యాపూర్‌లో పెద్దమ్మ తల్లి బోనాల జాతర

**భీమదేవరపల్లి, ప్రభాతవార్త:**
మాణిక్యాపూర్‌లో పెద్దమ్మతల్లి బోనాల జాతర ఘనంగా నిర్వహించారు. మంగళవారం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఐలబోయిన సాంబయ్య ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి బోనాల జాతరకు జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ఉండి తెలంగాణ ప్రజలపై నిండుగా ఉండి పాడిపంటలతో సుఖ సంతోషాలతోఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వేల్పుల రవీందర్ సంఘ సభ్యులు పిల్లి సంపత్ అయిలబోయిన కోటి మొగిలయ్య బిక్షపతి చిన్నబోయిన సంపత్ కొత్తకొండ వీరయ్య స్థానిక టీఆర్ఎస్ నాయకులు తాళ్లపల్లి రాజయ్య వల్లాల తిరుపతి తాళ్లపల్లి కుమారస్వామి కొత్తకొండ దేవస్థాన అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొప్పుల ఓదెలు తదితరులు పాల్గొన్నారు.



## పెద్ది సుదర్శన్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన వైఎస్ఆర్‌పి నాయకులు



**ధర్మసాగర్ నవంబర్29ప్రభాతవార్త:**
నర్సంపేట నియోజికవర్గంలో వైఎస్సార్ తెలవగాణ పార్టీ అధినేత వైఎస్ షర్మిల చేస్తున్న ప్రజాప్రస్థానం పాదయాత్రను నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అనుచరులు అడ్డుకొని షర్మిల బస్సును తడలబెట్టడాన్ని నిరసిస్తూ ధర్మసాగర్ మండల పార్టీ అధ్యక్షులు టేకుమట్ల విష్ణు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు అనిల్ రెడ్డి మండల నాయకులు నంగునూరు రాజు, కొలిపాక అనిల్, కొట్టె అనిల్ కుమార్, కట్టెపు రాజు, ఎండి జాహంగీర్ పాషీ, ఎండి రంహీం పాషా, చింతట రాజు, కొట్టె సునిల్, కనుకుంట్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణకు మారు పేరు ఏవివి విధ్యాసంస్థలు

### ఇంటర్ విద్యాధికారి కె.మాధవరెడ్డి

**వరంగల్ నవంబర్ 29ప్రభాతవార్త:**
వరంగల్ నగరంలో ఏవివి విద్యాసంస్థలు క్రమ శిక్షణకు మారుపేరని వరంగల్ ఇంటర్ విద్యాధికాని కె.మాధవరావు అన్నారు. మంగళవారం నిర్వహించిన కళాశాల వార్శికొత్సవ ఉత్సవాళ్ళో భాగంగా అయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ఆచార్య చందాకాంతయ్య స్థాపించిన ఏవివి విద్యాసంస్థలు క్రమశిక్షణకు ముఖ్యంగా సమాజ సేవకు మారుపేరు అని ఏవివి విద్యాసంస్థలు, జిల్లాలో ఏవివి ఇన్స్టిట్యూషన్స్ ఒక ప్రత్యేక స్థానం ఉందని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ లెక్చరర్స్ అసోసియేషన్ సహధ్యక్షులు తెలంగాణ స్టేట్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ధర్మేంద్ర కళాశాల కరస్పాండెంట్ డా. చందా విజయ్ కుమార్ సంఘం శాశ్వత సభ్యులు చందా శ్రీకాంత్ ఫిజికల్ డా.బి గోపి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాస్ రావు ఉపాధ్యాయులు విద్యార్తులు తదితరులు పాల్గొన్నారు.




## పార్టీ శ్రేణులకు కార్యకర్తలకు అండగా ఉంటాను

### వరంగల్ తూర్పు జిజెపి ఇంచార్జి కుసుమ సతీష్ బాబు



**వరంగల్ నవంబర్ 29ప్రభాతవార్త:**
భారతీయ జనతా పార్టీని నమ్ముకుని సేవచేసిన ప్రతీ పార్టీ కార్యకర్తను కాపాడుకునే బాధ్యత తన పై ఉందని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కాంటెస్టేడ్ అభ్యర్ధి తూర్పు బిజెపి ఇంచార్జి కుసుమ సతీష్‌బాబు అన్నారు. మంగళవారం కొత్త వాడకు చెందిన డిజెపి సీనియర్ నాయకులు దార్న రమేష్ బోన్ క్యాన్సర్‌తో అనారోగ్యానికి గురైన విషమం తెలిసి వారి నివాస గృహనికి బిజెపి శ్రేణులతో వెళ్లి పరామర్శించి అన వంతు సహకారాన్ని అందించారు. కార్యకర్తలకు కష్ట సుఖాల్లో వెన్నంటి ఉంటామని ఈ సందర్బంగా వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వన్నాల వెంకటరమణ, మార్టిన్ లూథర్, మాదాసు రాజు, ఆడెపు వెంకటేష్, కోమాకుల నాగరాజు, ముంద్రాతి వెంకటేశ్వర్లు, తుమ్మ రమేష్, గుండ ప్రభాకర్ గుప్త, తదితరులు ఉన్నారు.

## గ్రౌండ్ మ్యాట్లు పంపిణి చేసిన ఎస్సై నవీన్ కుమార్



**వేలేరు నవంబర్ 29ప్రభాతవార్త:**
వేలేరు మండలం షోడశ పల్లిగ్రామంలో ఎస్‌కెఎస్ డిఫెన్స్ అకాడమీలో శిక్షణ పోందుతున్న ఎస్సై కానిస్టేబుల్ అభ్యర్ధులకు వేలేరు ఎస్ఐ కె.నవీన్ కుమార్ గ్రౌండ్ మ్యాట్లను మంగళవారం పంపిణి చేశారు. అభ్యర్ధులకు డిసెంబర్ 8 నుంచి ప్రారంభమయ్యే ఈ వెంట్స్ లో ప్రతీ అభ్యర్ధి లక్ష్య సాధన తో కృషి చేసి ఈవెంట్స్ లో క్వాలిఫై కావాలని ఎస్ఐ సూచించారు. అనంతరం గ్రౌండ్లో ప్రార్టీస్ చేసే అభ్యర్ధులతో రన్నింగ్, ఫిజికట్ మూమెంట్స్ లో ఎస్సై పాల్గొన్నారు

# జనగామ వార్త

## ఈవెంట్లను ప్రతీరోజు ప్రాక్టీసు చేయాలి

### -ఏసీపీ డి.రఘుచందర్

*స్టేషన్‌ఘన్‌పూర్ నవంబరు29 (ప్రభాతవార్త) :* స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని విద్యాజ్యోతి డిగ్రీ కాలేజ్ గ్రౌండ్‌లో పోలీస్‌రిక్రూట్‌మెంట్‌లో భాగంగా ఎస్ఐ, కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాత



పరీక్షలకు క్వాలిఫై అయిన అభ్యర్థులకు స్థానిక ఏసీపీ డి.రఘుచందర్ పలుసూచనలు చేశారు. అందులో భాగంగా స్టేషన్‌ఘన్‌పూర్ చుట్టుపక్కల గ్రామాలకు చెందిన 40మంది ప్రిలిమ్స్ క్వాలిఫై అభ్యర్థులకు తదుపరి దేహదారుఢ్యానికి సంబంధించిన 1600మీటర్లరన్నింగ్, లాంగ్‌జంప్, షార్ట్‌పుట్ పరీక్షలు ఉంటాయని తెలిపారు. వాటిని ప్రతీరోజు క్రమం తప్పకుండా ప్రాక్టీస్ చేయడం ద్వారా సక్సెస్ సాధిస్తారని ఆయన సూచించారు. అదేవిధంగా లాంగ్‌జంప్, షార్ట్‌పుట్, రన్నింగ్ ప్రాక్టీస్ నిమిత్తం గ్రౌండ్‌ను పరిశీలించి వాటికి సంబంధించిన మరమ్మతులను పరికరాలను ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో స్థానిక సీఐ అల్లె రాఘవేందర్, 40మంది క్వాలిఫై అభ్యర్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ అంబాసిడర్‌గా చారబుడ్ల మాలతి నియామకం

*జనగామ, నవంబరు29 (ప్రభాతవార్త) :* స్వచ్ఛ సర్వేక్షన్-2023 కార్యక్రమంలో భాగంగా మంగళవారం




మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో స్వచ్ఛ అంబాసిడర్‌గా చారబుడ్ల మాలతిని నియమించారు. ఈసందర్భంగా మాలతిని మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున శాలువాతో సత్కరించారు. అనంతరం జరిగిన స్వచ్ఛ ఓరియంటేషన్ కార్యక్రమంలో భాగంగా చైర్మన్, వైస్‌చైర్మన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులకు స్వచ్ఛ సర్వేక్షన్‌పై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, మున్సిపల్ కమిషనర్ జె. రజిత, వైస్‌చైర్మన్ మేకల రాంప్రసాద్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీఐ శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బదిలీపై వచ్చిన ఎస్ఐ కుమారస్వామి

*జనగామ టౌన్, నవంబరు29 (ప్రభాతవార్త) :* జనగామ పోలీస్‌స్టేషన్‌కు నూతనంగా బదిలీపై వచ్చిన ఎస్ఐ ఎం.కుమారస్వామి జనగామ సీఐ ఎలబోయిన సంతోష్ యాదవ్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకే అందచేసారు. 2014బ్యాచ్‌కు చెందిన ఎస్ఐ ఎం.కుమారస్వామి వరంగల్ సీఐడీ విభాగంలో విధులు నిర్వహిస్తు జనగామకు బదిలీపై వచ్చారు. ఈసందర్భంగా సీఐ శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి విధులు చేపట్టారు.

## విద్యార్థుల హక్కుల పోరాటంకోసం ఎన్ఎస్‌యుఐ ముందుంటుంది

### -ఎన్ఎస్‌యుఐ జిల్లాఅధ్యక్షులు చిలువేరు అభిగౌడ్

*జనగామ టౌన్, నవంబరు29 (ప్రభాతవార్త) :* ఎన్ఎస్‌యుఐ విద్యార్థుల హక్కులపై పోరాడేందుకు ఎప్పుడూ తోడుగా ఉంటుందని ఎన్ఎస్‌యుఐ జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభిగౌడ్ తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ ఆటలపోటీలో జనగామ జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి గోల్‌మెడల్ సాధించిన జి.చరణ్, బ్రాంజ్ మెడల్ సాధించిన జి.ఉదయ్‌కుమార్, వారికి సహకరించిన పీడీ మేడం కళ్యాణిలతోపాటు రాష్ట్ర ఉత్తమ టీచర్‌గా అవార్డు అందుకున్న శ్రీనివాస్‌గౌడ్‌ను షీల్డులు అందించి మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ నర్సయ్య, వైస్‌ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ముఖ్యఅతిథులుగా హాజరు కాగా, సభ అధ్యక్షులుగా చిలువేరు అభిగౌడ్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లోకూడా ఉత్సాహంగా ఉండాలని, కళాశాలతోపాటుజిల్లాకు కూడా మంచి పేరు తీసుకురావాలన్నారు. ఇంటర్, డిగ్రీ చదివే విద్యార్థులు భవిష్యత్ నిర్ణయించేది ఈ వయసే కాబట్టి విద్యార్థులు ఎవరూకూడా చెడుదారిలో కాకుండా మంచిదారిని ఎంచుకోని భవిష్యత్‌లో ఉన్నతస్థానంలో ఉండేలా చేసుకోవాలన్నారు. ఈవయసులో ఏర్పర్చుకునే పునాదే భవిష్యత్‌ను నిర్ణయిస్తుందని, మీ తర్వాత వచ్చే భవిష్యత్ తరాలకు కూడా ఎన్ఎస్‌యుఐ ఎప్పుడూ తోడుగా ఉండి విద్యార్థుల హక్కుల గురించి మీతరఫున పోరాడడానికి తోడుగా ఉంటామన్నారు. కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులుమాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఎన్ఎస్‌యుఐ బృందానికి అభిగౌడ్‌కు కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్‌యుఐ ఇన్‌చార్జి గోపిచందర్, అజయ్, రాజు, ప్రవీణ్, ఉదయ్, అరవింద్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



## మత్స్యకారుల్లో వెలుగులు నింపేందుకే చేపపిల్లల పంపిణీ

### - అశ్వరావుపల్లి రిజర్వాయర్లోకి 5.70లక్షల చేపపిల్లల విడుదల

*రఘునాథపల్లి, నవంబరు29 (ప్రభాతవార్త) :* సీఎం కేసీఆర్‌తోనే నేడు తెలంగాణలో దేశంలో ఎక్కడా లేని విధంగా కులవృత్తులకు గుర్తింపు లభిస్తుందని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. మండలంలోని అశ్వరావుపల్లి రిజర్వాయర్‌లో 5లక్షల 70వేల చేపపిల్లలను 2లక్షల రొయ్యపిల్లలను మంగళవారం విడుదల చేశారు. ఈసందర్భంగా గ్రామ మత్స్యపారిశ్రామిక రంగం అధ్యక్షులు నీల ఆగయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ఆర్థిక పరిపుష్టికి ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మిషన్ కాకతీయలో 46వేల చెరువులను పునరుద్ధరించినట్లు తెలిపారు. రాష్ట్రంలో 2015నుంచి నేటి వరకు రూ.24వేల కోట్ల చేపపిల్లల కోసం ఖర్చుచేసినట్లు ఆయన తెలిపారు. ధర్మసాగర్, గండిరామారం, స్టేషన్‌ఘన్‌పూర్, ఉప్పుగల్లు, చీటకోడూరు, నవాబుపేట, అశ్వరావుపల్లి రిజర్వాయర్ల నిర్మాణంతో నియోజకవర్గం మరో కోనసీమను తలపిస్తోందన్నారు. కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారి నాగులు నాయక్, సర్పంచ్ తూముకుంట్ల సురేందర్‌రెడినవ, ఎంపీటీసీ సుల్తాన్ దేవేందర్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేష్‌యాదవ్, నాయకులు నామాల బుచ్చయ్య, మడ్లపల్లి సునీత, రాధాకృష్ణ, తిప్పారపు రమ్య, ముసిపట్ల విజయ్, బీర్రు మధు,కుర్ర కమలాకర్‌గౌడ్, దొరగొల్ల యాదగిరి పాల్గొన్నారు.



## బీజేవైఎం ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి

*పాలకుర్తి, నవంబరు29 (ప్రభాతవార్త) :* రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలతో పాటు నిరుద్యోగ భృతిని వెంటనే చెల్లించాలని కోరుతూ బీజేవైఎం ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ పాల్‌సింగ్‌కు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా సంఘం అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుంచి నేటివరకు ఉద్యోగ నియామకాలు జరపలేదని, ఉద్యోగ నియామకాలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అన్నిశాఖలకు నోటిఫికేషన్లు జారీచేసి వాటి నియామకాలను వెంటనే జరపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు దుంపల సంపత్, నాయకులు రాణాప్రతాప్, అమరేందర్, గణేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

**-నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలి..:**

**జఫర్‌గఢ్..:** బీజేవైఎం రాష్ట్రపార్టీ పిలుపుమేరకు రాష్ట్రంలోఉన్న ఉద్యోగ నియామకాలు నిరుద్యోగ భృతి వెంటనే విడుదల చేయాలని బీజేవైఎం నాయకులు ఎమ్మార్వోకు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగ బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పూంద్రు నవీన్‌రెడ్డి మాట్లాడుతూ యువకులు, నిరుద్యోగులు పోరాడి బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుంచి నేటి వరకు ఉద్యోగ నియామకాలు జరపలేదన్నారు. ఉద్యోగ నియామకాలు లేక రాష్ట్రంలోని నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు ఇంటికో ఉద్యోగం నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లిస్తామని హామీలు ఇవ్వడం జరిగింది కానీ వాటి అమలులో మాత్రం రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, లేనియెడల బీజేవైఎం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేపడుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షులు మదన్‌మోహన్, బుర్ర తిరుపతిగౌడ్, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.



## పదోన్నతులు, బదిలీలు వెంటనే చేపట్టాలి

*జఫర్‌గఢ్, నవంబరు29 (ప్రభాతవార్త) :* ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలను వెంటనే చేపట్టాలని జనగామ జిల్లా టీఎస్ యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కానుగంటి రంజిత్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. జఫర్‌గఢ్ మండల మహాసభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా పదోన్నతులు లేక ఉపాధ్యాయులే కాకుండా విద్యావ్యవస్థ నష్టపోతుందన్నారు. 317జీవో వలన నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయంచేయాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఈసమావేశంలో మండల అధ్యక్షులుగా కోరుకొప్పుల రాజు, ప్రధాన కార్యదర్శిగా పి.భానుప్రకాష్, ఉపాధ్యక్షులుగా వి.శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షురాలుగా సిహెచ్.ఉమారాణి, కోశాధికారిగా ఎ.కృష్ణమోహన్, కార్యదర్శులుగా ఎస్.పావని, జి.యశ్వంత్‌కుమార్, కె.రజిత, ఆడిటర్‌గా తాడూరి సుధాకర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి మంగు జయప్రకాష్ ప్రకటించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో ముందుంటానని తెలిపారు.






# పునరావాస ప్యాకేజీపై దళారుల చేతివాటం

**-కాపురం ఆర్అండ్ఆర్ ప్యాకేజీలో అక్రమ వసూళ్లు**

**-ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం**

*మల్హర్‌రావు, నవంబర్ 29, ప్రభాతవార్త*



కాపురం పునరావాస ప్యాకేజీపై దళారులు భారీగా చేతివాటం ప్రదర్శించారని తాడిచర్లలో జోరుగా ప్రచారం సాగుతోంది. వివరాల్లోకి వెళితే..మండలకేంద్రమైన తాడిచర్లలోని కాపురం ఆదివాసీ గిరిజన(ట్రైబల్) ఆవాస గ్రామం ఓసిపి బ్లాక్-1లో పూర్తిగా కల్పోయింది. ఈక్రమంలో కొందరు దళారులు జెన్‌కో(ప్రభుత్వ) సొమ్ము కాజేయడానికి పెద్ద ఎత్తున అక్రమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన విషయం తెలిసిందే. దీంతో ఆదివాసీ గిరిజనులు(నాయకపోడు)లకు భారీగా నష్టం జరిగినట్లు తెలిసింది. ఈక్రమంలో కొందరు దళారులు ఇతర గ్రామాల నుంచి ఇండ్ల నిర్మాణం చేపట్టిన లబ్ధిదారుల నుంచి లాయర్ల పేరుతో భారీగా వసూళ్లకు పాల్పడ్డారు. ఇందుకు సాక్ష్యత్తు నిదర్శనమే గతంలో కాపురం 14వ వార్డులో వార్డు మెంబరుగా కొనసాగిన బూషణవేణి నంభయ్య ఇళ్లు నిర్మించుకున్నాడు. ఇటీవల అతను అనారోగ్యంతో మృతి చెందాడు. బొగ్గు తవ్వకాల్లో భాగంగా ఇండ్లకు నష్టపరిహారం చెల్లించి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ సైతం చెల్లించింది. కాగా తాడిచర్ల గ్రామానికి చెందిన కొందరు దళారులు బూషణవేణి అరుణ అనే వితంతు మహిళ(నంభయ్య భార్య)ను గత రెండు నెలలుగా రూ.లక్ష ఇరవై వేలు చెల్లించాలని వేధించడంతో దళారుల వేధింపులు తాళలేక దళారీ ఖాతాలో జమచేయడం జరిగిందని వితంతు మహిళ మంగళవారం విలేకరుల ఎదుట కన్నీరు మున్నీరైంది. మిగతా రూ.40వేలు 48గంటల్లో చెల్లించకుంటే నీసంగతి చెబుతామని బెదిరింపులకు గురి చేసినట్లు వాపోయింది. ప్రభుత్వం అందించిన నష్ట పరిహారం, ప్యాకేజీపై ఈదళారుల పెత్తనం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వితంతు మహిళకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఈప్యాకేజీ అక్రమ వసూళ్ల బాగోతంపై స్పందించి పూర్తి విచారణ చేపడితే ఇలాంటి దారుణాలు కోకొల్లలుగా వెలుగులోకి వచ్చే అవకాశం లేకపోలేదు.

## నిరుద్యోగ భృతి చెల్లించాలని తాసీల్దార్‌కు వినతి

*మహాముత్తారం, నవంబర్ 29, ప్రభాతవార్త*



బిజేవైఎం మహాముత్తారం మండల ఆధ్వర్యంలో నిరుద్యోగ భృతి చెల్లించాలని కోరుతూ మంగళవారం మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ పాలకుర్తి మాధవికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పిలుమరి సంపత్, బిజేవైఎం ఉపాధ్యక్షుడు ఠాకూర్ హర్ష, ప్రధాన కార్యదర్శులు శివకుమార్, పూర్ణచందర్, యామన్‌పల్లి ఉపసర్పంచ్ తిరుపతి, సోషల్ మీడియా ఇంచార్జ్ మానేటి శేఖర్, వినోద్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో సుబ్రహ్మణ్య షష్టి

*కాటారం, నవంబర్ 29, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల శ్రీ ఆనంద ధర్మశాస్త అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం సుబ్రహ్మణ్య షష్టిని పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా సుబ్రహ్మణ్య స్వామి వారికి విశేష పూజా కార్యక్రమం, ప్రత్యేక అభిషేకం, అలంకరణతో ప్రత్యేక పూజాది కార్యక్రమాలను నిర్వహించారు. అయ్యప్ప ఆలయ పురోహి తులు, అయ్యప్ప దీక్షాపరులు, పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం భోజనం అందజేయాలి

*కాటారం, నవంబర్ 29, ప్రభాతవార్త*

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందజేయాలని కాటారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు అన్నారు. మంగళవారం కాటారం మండలంలోని మేడిపల్లి అంగన్‌వాడీ సెంటర్‌ను తనిఖీ చేసి పిల్లలు, బాలింతలకు పౌష్టికాహారం ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మేడిపల్లిల గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు రిజిష్టర్‌ను తనిఖీ చేశారు. వంట గది స్టోర్ రూం భోజనశాలను పరిశీలించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కాంట్రాక్ట్ సిబ్బంది స్ట్రైక్‌లో వెళ్లారని, వేరే వారు రావడం లేదని, చాలా ఇబ్బందికి గురౌతున్నామని తెలుపగా పైఅధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని చెప్పారు. ఈకార్యక్రమంలో వారితో పాటు మేడిపల్లి పంచాయతీ కార్యదర్శి రాకేష్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.



## గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

*చిట్యాల, నవంబర్ 29, ప్రభాతవార్త*



గిరిజనుల కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని అందుకుతండా గ్రామంలో సీఎంజీవి పథకం కింద మంజూరైన బోరు బావుల పనులను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా గిరిజనులకు సంబందించిన 170 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో 13 బోరు బావులను మంజూరు చేయటం జరిగిందని అన్నారు. గిరిజనుల కోసం రిజర్వేషన్‌ల పెంపుతో పాటు పోడు చేసుకుంటున్న వారికి హక్కు పత్రాలను ఇచ్చే ప్రక్రియను చేపట్టడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం సీఎం కేసిఆర్ కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాలకు న్యాయం చేయటం జరుగుతుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దావు వినోదవీరారెడ్డి, జడ్పీటీసీ గొర్రె సాగర్, పీఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్‌రెడ్డి, వైస్ చైర్మన్ గణపతి, సర్పంచ్ సిద్దంకి భాస్కర్, కామిడి రత్నాకర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, రవీందర్, రాజేందర్, సంపత్ పాల్గొన్నారు.

## కేటికే ఓసిలో 11వ వేతన సవరణ అమలు జాప్యంపై నిరసన

*గణపురం, నవంబర్ 29, ప్రభాతవార్త*



బొగ్గుగని కార్మికుల 11వ వేతన సవరణ త్వరితగతిన పూర్తి చేయాలని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం బ్రాంచ్ సెక్రటరీ మాదాసు సుదర్శన్ ఆధ్వర్యంలో మంగళవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈసందర్బంగా మాట్లాడుతూ..11వ వేజు బోర్డుకాలం 18నెలలు అయిపోయిందని ఇప్పటి వరకు ఆరు సమావేశాలు జరిగినవని కనీసం మధ్యంతర భృతి కూడా ప్రకటింపజేయలేని దౌర్భాగ్య స్థితికి జాతీయ కార్మిక సంఘాల పరిస్థితికి దిగజారిందని అన్నారు. 18నెలలుగా తీవ్రమైన ఆర్థిక నష్టానికి గురవుతున్న బొగ్గుగని కార్మికుల వేతన సవరణను 25శాతానికి తగ్గకుండా వెంటనే ఒప్పందం చేసుకొని బొగ్గుగని కార్మికుల ఇతర సమస్యలు కూడా పరిష్కారం కాకపోవడానికి నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వం వైఖరికి, జాతీయ కార్మిక సంఘాల నిర్లక్ష్యానికి తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. సింగరేణి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు నిరుద్యోగ భృతి కల్పించాలి

*భూపాలపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి కల్పించాలని మండల బీజేవైఎం ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్‌కు వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు బుర్ర సాయికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కల్పిస్తామని హామీ ఇచ్చి నేటి వరకు అమలు చేయలేదని ఆరోపించారు. నిరుద్యోగులకు నెలకు రూ. 3016 చెల్లించాలని, ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. అనంతరం అధికారికి వినతి పత్రం అందజేశారు. బీజేవైఎం నాయకులు మదికొండ రాకేష్, సందీప్, నితిన్, కళ్యాణ్‌రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యుత్ ఉద్యోగుల సంఘ నూతన కార్యవర్గం

*భూపాలపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గిరిజన విద్యుత్ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. పట్టణంలోని గిరిజన విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘ భవనంలో జరిగిన కార్యక్రమంకు ఎస్ఈ మల్హూర్ నాయక్, కంపనీ కార్యదర్శి అజ్మీర శ్రీరాంనాయక్, ఎన్నికల నిర్వహణ అధికారిగా యల్ దేవిదాస్, బి సందీప్‌పాటిల్, డి తారచంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా భూపాలపల్లి జిల్లా సర్కిల్ అద్యక్షుడుగా గుగులోత్ నగేష్, కార్యదర్శిగా బాదావత్ వెంకట్రాములు, కార్యనిర్వాహఖ అధ్యక్షులుగా బాతోతు ఉపేందర్, ఉపాధ్యక్షులుగా పాలకుర్తి రవి, కోశాధికారిగా లకావత్ వెంకన్న ఎన్నికయ్యారు. అదే విధంగా భూపాలపల్లి డివిజన్ కమిటీ అధ్యక్షుడుగా భూక్యా రాజు, కార్యదర్శిగా భూక్యామంగీలాల్, కార్యనిర్వాహణ అధికారి లావుడియా రఘు, కోశాధికారిగా జాటోత్ రతన్‌సింగ్ ఎన్నికయ్యారు.

## భక్తాంజనేయ ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

*కాటారం, నవంబర్ 29, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల భక్తాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి చీమల స్వరూప-వెంకటస్వామి దంపతులు రూ.50,116/- విరాళంగా అందించినట్లు ఆలయ పునర్నిర్మాణ కమిటీ మంగళవారం ప్రకటనలో పేర్కొంది. ఈసందర్భంగా విరాళం అందించిన చీమల వెంకటస్వామిని కమిటీ శాలువాతో ఘనంగా సన్మానించింది. ఈకార్యక్రమంలో చీమల రాజు, కొట్టె ప్రభాకర్, జక్కు మొగిలి, కొట్టె శంకరయ్య, పసుల మొగిలి, తోట వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# పేదింటి ఆడపిల్లలకు పెద్దన్న కేసీఆర్

*టేకుమట్ల, నవంబర్ 29, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పేరింటి ఆడబిడ్డలకు అండగా నిలిచి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు అందిస్తున్నారని భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం టేకుమట్ల మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి షాదీముభారక్, ముఖ్యమ ంత్రి సహాయనిధి లబ్దిదారులకు 23 లక్షల రూపాలయల చెక్కులను భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్యఅతిథి హాజరై పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి అనేక అన్యాయం జరిగిందని, తెలంగాణ ప్రాంతం రావలసిన నిధులు ఉద్యోగాలు అన్యాక్రాంతమయ్యాయి, మలిదశ ఉద్యమం సమయంలో ఎందరో విద్యార్థి విద్యార్థులు మేధావులు పోరాట ఫలితం నేటి తెలంగాణ సహకారం అయిందని తెలంగాణ ఏర్పాటు తర్వాత గడిచిన తొమ్మిది సంవత్సరాలలో అనేక రంగాలలో అభివృద్ధి సాధించడం జరిగింది అని ఆయన అన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసి మైనార్టీ పేదింటి ఆడపిల్లల కోసం కళ్యాణ లక్ష్మి షాది ముబారక, అనే బృహత్తరమైన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మాత్రమే అని, ఇంతటి బృహత్కరమైన కార్యక్రమాన్ని చేపట్టిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు




ఏదింటి ఆడపిల్లలకు పెద్దన్నగా నిలుస్తున్నాడని, అనేక అనారోగ్యాల గురై ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న నిరుపేద కుటంబీలకులకు ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా నిధులు మంజూరు చేస్తూ అధైర్య పడొద్దు నేనున్నాను అంటూ భరోసా కల్పిస్తున్న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నుంచి అర్హులైన దళిత కుటుంబాలకు మూడు ఎకరాల వ్యవసాయ భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు దళిత బంధు, అందిస్తూ రైతుల కోసం రైతుబంధు రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్తు సరఫరా రైతన్నకు ఆదుకోవడంలో 29 రాష్ట్రల్లో తెలంగాణ రాష్ట్రం ప్రధామ స్థానంలో ఉందని గర్భిణీ స్త్రీలకు కెసిఆర్ కిట్టు ఆడపిల్ల పుడితే 13 వేల రూపాలయలు, మగ పిల్లవాడు పుడితే 12 వేల రూపాయల అందిస్తూ అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తున్న తెరాస ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలందరూ కృతజ్ఞతలై ఉండాలని, తెలంగాణలో జరుగుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాల చూసి ఓర్వలేక భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు దుష్ప్రచారం చేస్తూ అబ్బం గడుపుతున్నారని అలాంటి నాయకుల మాటలు నమ్మి మోసపొవద్దని తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టిఆర్ఎస్ ప్రభుత్వానికి గెలిపించడం కోసం ప్రజలందరూ ప్రజా ప్రతినిధులు సిద్దంగా ఉండాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, వైస్ ఎంపిపి పోతనవేని ఐలయ్య, తహశీల్దార్ వై రామారావు, ఎంపిడివో పనస అనిత, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్, టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గునిగంటి మహేందర్ గౌడ్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు సంగి రవి, టేకుమట్ల సర్పంచ్ పొలాల సరోత్తమ్‌రెడ్డి, టేకుమట్ల ఎంపిటిసి ఆది సునిత రఘు, రాఘవరెడ్డిపేట సర్పంచ్ మధుర మహేందర్‌రెడ్డి ఏంపేడు సర్పంచ్ కొలిపాక రాజయ్య, సోమనపల్లి సర్పంచ్ ఉద్దమారి మహేష్ యాదవ్, అంకుషాపూర్ సర్పంచ్ పండుగ శ్రీనివాస్ దుబ్యాల సర్పంచ్ ఉమేందర్రావు, ఆరేపల్లి సర్పంచ్ గజ్జి సుజాత రమేష్, రామకృష్ణాపూర్ (వి) సర్పంచ్ అడగాని లతా రామారావు, గర్మిళ్ళపల్లి సర్పంచ్ నల్లబెల్లి రమా రవిందర్, రాఘవపూర్ సర్పంచ్ నందికొండ శోభారాణి మహిపాల్ రెడ్డి, వెలిశాల సర్పంచ్ చింతలపల్లి విజయ శ్యామ్‌రావు, మధులోరిపల్లి సర్పంచ్ కట్కూరి నరసింహారెడ్డి, కుందనపల్లి సర్పంచ్ పొన్నం కోమల చంద్రయ్య వెంకట్రావుపల్లి సర్పంచ్ నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ ఎంపిటిసిలు సంగి రవి, తిరుమల లచ్చిరెడ్డి, చంద్రకళ మొగిలి, పింగిలి వెంకటేశ్వర్‌రెడ్డి, బిక్కినేని అనిత సంపత్‌రావు, పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

*టేకుమట్ల, నవంబర్ 29, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావడానికి కార్యకర్తలు సైనికులుగా పని చేయాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డిపేట గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు దేశెట్టి గోపాల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జీ చందుపట్ల కీర్తి రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామ స్థాయి మండల స్థాయి జిల్లా స్థాయి నాయకులందరూ భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వం ద్వారా తెలంగాణ రాష్ట్రానికి వస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరి అయ్యే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేద కేటుంబానికి చేరే విధంగా చూడాలని చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కన్నం యుగేందర్ రాష్ట్ర నాయకులు చందుపట్ల సత్యపాల్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపన్న నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్‌రెడ్డి జిల్లా నాయకులు సుంకరి మనోహర్ బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దావు రఘు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు గుర్రపు నాగరాజు, బండారి సమ్మయ్య బిజెవైఎం మండల అధ్యక్షులు కొలుగూరి రమేష్, బిజెవైఎం ప్రధాన కార్యదర్శి శివ, బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు బిల్ల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## గనుల వద్ద టీబీజీకేఎస్ నిరసన

*భూపాలపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త*

వేతన ఒప్పంద సవరణ తొందరగా పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు, కార్యకర్తలు మంగళవారం భూపాలపల్లి ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద నిరసన కార్యక్రమంను చేపట్టారు. 11వ వేజ్‌బోర్డు కాలపరిమితి ముగిసి 18 మాసాలు గడచినా వేతన సవరణ చేపట్టడం లేదని కనీసం మద్యంతర భృతి చెల్లించటం లేదని ఆరోపిస్తూ నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంకు బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ కొక్కుల తిరుపతి అధ్యక్షత వహించగా కార్యక్రమంలో కేటికే 1వ గని వద్ద కొచ్చేర్ల రవికుమార్, కేటికే 8లో ఫిట్ సెక్రటరి రాంచంద్రం, జగపతిరావు, టీబీజీకేఎస్ నాయకులు రత్నం సమ్మిరెడ్డి, బడితెల సమ్మయ్య, ఎం సంపత్, బి సుదర్శన్‌గౌడ్, కోడేపాక శంకర్, బి కుమారస్వామి, సజ్జనపు స్వామి, ప్రేంసింగ్, కే రాంచంద్రం, కే రవీందర్, రాజ్‌కిరణ్, ఎండి గౌస్, ఆదిరెడ్డి, మండల శ్రీనివాస్, ఎస్ వెంకటేశ్వర్లు, రవిందర్, కేటికే 6వ గనిలో ఫిట్ సెక్రటరి బాషనపల్లి కుమారస్వామి ఆద్వర్యంలో నాయకులు నిరసన తెలిపారు. తదితరులు పాల్గొన్నారు.



## పేయింటర్స్ సంక్షేమ సంఘం నూతన కమిటీ

*భూపాలపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త*



భూపాలపల్లి పేయింటర్స్ సంక్షేమ సంఘం నూతన కమిటీని మంగళవారం పట్టణంలోని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఎన్నుకున్నారు. అద్యక్షుడుగా గుడికందుల శ్రీనివాస్, ఉపాద్యక్షుడుగా ఈసంపల్లి రమేష్, సభ్యులుగా నాగుల లక్ష్మణ్, బండారి రమేష్, కొమురవేల్లి శ్రావన్, హైమద్, శ్రావన్, నరేషన, బద్రి, అంజీ, రమేష్, రాజబాబు, నిరంజన్, సతీష్, నారాయణ, క్రాంతికుమార్, గౌరవ అద్యక్షులుగా రాళ్లబండి బాపు, ముఖ్య సలహాదారులుగా రత్నం కిరణ్‌ను ఎన్నుకున్నారు.

## చెవిటి మూగ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

*భూపాలపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణంలోని కొమ్మిడి జితేందర్‌రెడ్డి నాలుగవ వర్ధంతిని పురస్కరించుకొని చెవిటి, మూగ పాఠశాల విద్యార్థులకు బ్లాంకెట్‌లు, దుప్పట్లు పంపిణీ చేశారు. పట్టణంలోని హెచ్ఎంఆర్‌డిఎస్ పాఠశాలకు చెందిన విద్యార్ధులకు జితేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులు ఝాన్సి, సుమంత్‌రెడ్డి, సాత్విక, జ్యోత్స్న అందజేశారు.



## చిదినేపల్లి తెరాస మహిళ గ్రామ కమిటీ ఎన్నిక

### -గ్రామ అధ్యక్షురాలుగా దేవునూరి సౌజన్య

*కాటారం, నవంబర్ 29, ప్రభాతవార్త*

మండలంలోని చిదినేపల్లి గ్రామ తెరాస మహిళ గ్రామ కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. టిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గం ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ఆదేశాల మేరకు గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు టిఆర్ఎస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు డా.అలుబాక సుజాత తెలిపారు. గ్రామ కమిటీ అధ్యక్షురాలుగా దేవునూరి సౌజన్య, ఉపాధ్యక్షురాలుగా చీర్ల సమత, ప్రధాన కార్యదర్శిగా కమ్మగోని స్వప్న, సంయుక్త కార్యదర్శిగా బౌతు స్వప్న, ప్రచార కార్యదర్శిగా బండం సుగుణ, కోశాధికారిగా జైన్ పోసక్క, కమిటీ సభ్యులను ఎన్నుకున్నట్లు వారు ప్రకటించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఊర వెంకటేశ్వర రావు, గ్రామశాఖ అధ్యక్ష, ఉపాధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, సర్పంచ్, ఉపసర్పంచ్, సీనియర్ నాయకులు, తెరాస కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## యువతకు నిరుద్యోగ భృతి కల్పించాలి

*మల్హార్‌రావు, నవంబర్ 29, ప్రభాతవార్త*




నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి కల్పించాలని మండల బీజేవైఎం ఆద్వర్యంలో మంగ ళవారం తహసీల్ధార్‌కు వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కల్పిస్తామని హామీ ఇచ్చి నేటి వరకు అమలు చేయలేదని ఆరోపించారు. నిరుద్యోగులకు నెలకు రూ. 3016 చెల్లించాలని, ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. అనంతరం డిప్యూటి తహసిల్ధార్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు నూకల మహేందర్, రాగం సతీష్, లింగన్నపేట అశోక్, అంగజాల సంజీవ్ పాల్గొన్నారు.

## వ్యవస్థ మార్పు ఉద్యమాలకు విద్యార్థులు సహకరించాలి

**- సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి పాయం చినచంద్రన్న**

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 29, ప్రభాతవార్త:*

సమాజంలో ఉన్న వ్యవస్థ మారు ఉద్యమాలకు విద్యార్థులు సహకరించినప్పుడే దేశంలో పేదల రాజ్యం కోసం సాగుతున్న వ్యవస్థ మార్పు కోసం పోరాటాలు ముందుకు సాగుతాయని సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి పాయం చినచంద్రన్న అన్నారు. మంగళవారం




జిల్లా కేంద్రంలోని సమైఖ్య డిగ్రీ కళాశాలలో పిడిఎస్‌యు జిల్లా 16వ మహాసభలను చదల ప్రశాంత్, శేఖర్, ఉదయ్‌ల అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాలక వర్గాల విధానాలతో దేశంలోనే ధనికులు, పేదల మధ్య వ్యత్యాసం పెరుగుతుందన్నారు. ధనికులను మరింత ధనికులుగా చేస్తూ పేదరికం, నిరుద్యోగం, ఆకలిచావులు, వలసలు పెరిగే విధంగా చేస్తున్న పాలకవర్గ విధానాలపై విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలు పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపాటి పృథ్వీ, నర్సింహారావు, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొత్తపల్లి రవి, బిల్లకంటి సూర్యం, ఏఐకెఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మదనపల్లి వీరన్న, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కార్యదర్శి పైండ్ల యాకయ్య, తదితరులు పాల్గొన్నారు. అనంతరం పిడిఎస్‌యు నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా రాచకొండ ఉదయ్, ఉపాధ్యక్షులుగా బానోత్ శేఖర్, ప్రధాన కార్యదర్శులుగా బూతుకేస సంతోష్, సహాయ కార్యదర్శిగా ఎండీ పాషా, కోశాధికారిగా ఎస్‌కె జావీద్‌తో పాటు మిగతా కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

## ఎన్నికల ముందు అనేక మంది వస్తుంటారు

**- అభివృద్ధి చేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి**

**- కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్**

*మహబూబాబాద్, నవంబర్ 29, ప్రభాతవార్త:*

ఎన్నికల సమయంలో అనేకమంది నాయకులు వచ్చి మాయమాటలు చెప్పి గెలిచిన తర్వాత అభివృద్ధిని మరచిన రోజులు అనేకం ఉన్నాయని, ఇలాంటి సమయంలో ప్రజలు మరోసారి వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్ కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తహశీల్ధారు కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా మంజూరైన చెక్కులను కుటుంబ సభ్యులకు అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్న సిఎం కేసీఆర్‌కు మరోసారి అవకాశమిచ్చి కేంద్రంలోని ప్రజాధనాన్ని ఆదాని, అంబానీల లాంటి ధనికులకు దోచిపెడుతున్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు. ఈ ప్రాంతంలో ఏ ఒక్క నాయకుడు కూడా ప్రనజలకు అందుబాటులో ఉన్న సందర్భాలు లేవని, నేను అనునిత్యం ప్రజల మధ్యన ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, ఎంపీపి భూక్యా మౌనిక, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ. ఫరీద్, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, తహశీల్ధారు నాగభవాని, జిల్లా ప్రజాపరిషత్ కోఆప్షన్ సభ్యులు మహబూబ్ పాషా, వార్డు కౌన్సిలర్ మార్నేని వెంకన్న, సలీం, గ్రంధాలయ పాలకమండలి సభ్యులు పెద్ది సైదులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## అఖిల భారత రైతుకూలీ సంఘం సమావేశాలను జయప్రదం చేయాలి

**- అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పాయం చినచంద్రన్న**

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 29, ప్రభాతవార్త:*

దేశంలో, రాష్ట్రంలో రైతులపై జరుగుతున్న అనేక దాడులు, రైతు వ్యతిరేక విధానాలు, పోడు భూముల సమస్య పలు అంశాలపై డిసెంబర్



14న చర్చించేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగే అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర సమావేశాలను జయప్రదం చేయాలని సంఘ రాష్ట్ర సహాయ కార్యదర్శి పాయం చినచంద్రన్న అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులను భూమిలో నుండి వెళ్లగొడుతూ కూలీలకు పట్టణాలకు వలస పోయేవిధంగా చేస్తున్న అంబానీ, ఆదాని లాంటి వాళ్లను కేంద్రప్రభుత్వం ధనికులుగా మారుస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముంజంపల్లి వీరన్న, ఉమ్మగాని సత్యం, రాపాక శంకరయ్య, ఆలకుంట్ల కొమురయ్య, కె. భాస్కర్ రెడ్డి, పైండ్ల యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ప్రోత్సహించాలి

**- జిల్లా కలెక్టర్ కె.శశాంక**

*మరిపెడ, నవంబర్ 29, ప్రభాతవార్త:*

విద్యార్థినీ విద్యార్థులకు సైన్సు పట్ల ఉపాధ్యాయులు అవగాహన పెంచి




శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు తయారుచేసిన ఎగ్జిబిట్లను పరిశీలించారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్యసాధన కొరకు నిరంతరం కృషి చేయాలన్నారు. విద్యార్థి దశ నుండి వచ్చే అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు ప్రతి పాఠశాలలో, కళాశాలలో సైన్స్‌ఫేర్ నిర్వహించడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో ఏ రంగంలో రాణించాలన్నా పాఠశాల ప్లాట్‌ఫాం అత్యంత కీలకమైందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణ, సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, ట్రైబల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్, మిని గురుకులం ప్రధానోపాధ్యాయురాలు మైథిలి, తహశీల్ధారు పిల్లి రాంప్రసాద్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## టూరిస్టు గైడు ధరఖాస్తులకు ఆహ్వానం

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్ 29, ప్రభాతవార్త:*

ఇంక్రెడిబుల్ ఇండియా టూరిస్టు ఫెసిలిటేటర్‌గా చేయాలనుకునే వారి నుండి కేంద్ర పర్యాటక శాఖ ధరఖాస్తులను ఆహ్వానిస్తుందని మంగళవారం జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయం నుండి ఒక ప్రకటన వెలువడింది. స్థానికంగా ఉండే అభ్యర్థులు ఎవరైనా సరే రక్షిత కట్టడాలలో గైడుగా పనిచేయవచ్చని, గైడ్‌గా పనిచేసేవారికి వివిధ విభాగాలలో శిక్షణ ఉంటుందని కేంద్ర పర్యాటక శాఖ నిర్వహించే ఆన్‌లైన్ పరీక్షలో అర్హత సాధించాలని జూన్, డిసెంబర్ నెలలో నిర్వహించే ఆన్‌లైన్ పరీక్షల కోసం ధరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ధరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఇంటర్ పూర్తి చేసి 18 నుండి 40 సం॥ల లోపు ఉండాలన్నారు.




## బీఎస్పీ ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు29 ప్రభాతవార్త :*

మహాత్మా జ్యోతిరావుపూలే 132వ వర్ధంతినిపురస్కరించుకుని బీసీలకు 50శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ సోమవారం రాత్రి బీఎస్‌పీ ఆధ్వర్యంలో శివునిపల్లిలో అంబేద్కర్ విగ్రహం నుంచి స్టేషన



ఘన్‌పూర్ బస్టాండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం వరకు కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తు బీఎస్‌పీ జనగామ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి వెంకటస్వామి మాట్లాడుతూ నిరక్షర అంధకార భారతంలో అక్షరాల వెలుగులు ప్రకాశింపచేసిన యోధుడు బహుజన పితా మహుడు మహాత్మా జ్యోతిరావుపూలే అని కొనియాడారు. రాబోయే రోజుల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు వచ్చేంత వరకు పోరాడతమని, బీసీలకు చట్టసభల్లో వారి జనాభా ప్రాతిపదికన 60నుంచి 70సీట్లు బీఎస్‌పీ తరుపున ఇస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో బీఎస్‌పీ నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు గంగారపు రజని, ఉపాధ్యక్షులు మోకినపల్లి చక్రపాణి, బీవీఎఫ్ కన్వీనర్ నీరటి దీపక్‌రాజ్, మండల ప్రధాన కార్యదర్శి జలగం ప్రవీణ్, బీవీఎఫ్ చిల్పూర్ మండల కన్వీనర్ అభిషేక్ పాల్గొన్నారు.

## తమ్మడపల్లిలో పోలీసుల కార్డెన్‌సెర్చ్

*బచ్చన్నపేట, నవంబరు29 ప్రభాతవార్త :*

వరంగల్ సీపీ తరుణ్‌జోషి ఆదేశాల మేరకు గ్రామంలో కార్డెన్‌సెర్చ్ కార్యక్రమం నిర్వహించినట్లు సీఐ నాగబాబు తెలిపారు. మంగళవారం రాత్రి



మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో సీఐ నాగబాబు నేతృత్వంలో ఎస్ఐ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో కార్డెన్‌సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో ఇంటింటిని తనిఖీ నిర్వహించి సరైన ధ్రువీకరణ పత్రాలు లేని ద్విచక్రవాహనాలను స్వాదీనం చేసుకున్నారు. అనంతరం సమవేశంలో వారు మాట్లాడుతూ గుట్కా, గంజాయి, మద్యం మొదలైన వ్యసనాలకు దూరంగా ఉండాలని, తమ కాలనీలో ఏ విధమైన అసాంఘిక కార్యకలాపాలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా బాల్యవివాహాలు, సీసీకెమెరాలపై వివరించారు. కార్యక్రమంలో ఎస్ఐలు సృజన్‌కుమార్, గ్రామసర్పంచ్ మేకల రజిత, రాజు, పోలీసుసిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం కుట్రలను తిప్పికొట్టాలి

*బచ్చన్నపేట, నవంబరు29 ప్రభాతవార్త :*

వికలాంగుల చట్టాలను మార్చాలనే కేంద్ర ప్రభుత్వం కుట్రలను తిప్పికొట్టాలని వికలాంగుల హక్కులజాతీయ వేదిక మండల అధ్యక్షులు మామిడాల రాజేశ్వరి అన్నారు. మంగళవారం బచ్చన్నపేట మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 26,27,28తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించే మహాసభల వాల్‌పోస్టర్లను ఎంపీడీవో రఘురామకృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల హక్కల సంక్షేమం గురించి చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో వికలాంగులు పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను మార్చాలనే కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. కార్యక్రమంలో కొత్తపల్లి రమేష్, రాజవ్వ, సిద్దవ్వ, సిద్దులు, భిక్షపతి, నర్సయ్య పాల్గొన్నారు.

## ఖబర్దార్ తెరాస నాయకుల తీరుమార్చుకోవాలి

*నెల్లికుదురు,నవంబర్ 29,ప్రభాతవార్త*

ఖబర్దార్ తెరాస నాయకుల తీరుమార్చుకోవాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ మహబూబాబాద్ జిల్లా యూత్ విభాగం అద్యక్షులు గుగులోతు



రామునాయక్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిలపై నర్సంపేట నియోజకవర్గంలో సంస్కారం తెలియని తెరాస నాయకులు దాడికి పాల్పడాన్ని నీరసిస్తూ పార్టీ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....తెలంగాణ ప్రజల ప్రజా సమస్యలను తెలుసుకోవడం కోసం అధినేత్రి షర్మిల చేస్తున్న ప్రజాప్రస్థాన యాత్రను చూసి తట్టుకోలేక కొంతమంది తెరాస దుండగులు అడుగడుగా ఆందోళనలు కలిగించిడం,బస్సుకు నిప్పంటించడం,ప్లెక్సిలు కాల్చివేయడం తెరాస నాయకుల పిరికిమాలిన చర్యగా చూస్తున్నా మన్నారు.ప్రజల్లో షర్మిలకు పెరుగుతున్న ఆధరణను చూసి ఓర్వలేకనే ఈలాంటి చర్యలకు పాల్పడుతున్నారన్నారు.ఇప్పటికైన తెరాస నాయకులు షర్మిల వలే జనంలో ఉండాలని,గుండాలుగా ఈలాంటి చర్యలకు పాల్పవద్దని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యాకుబ్, వెంకటేష్,సంతోష్,పవన్,చక్రు,తౌర్య,సుమన్,యాకన్న పాల్గొన్నారు.

## అభూములను.. ఎస్సీలకే ఇవ్వండి,

### సాధ్యం కాకుంటే ఫారెస్టుకే ఉంచండి

### చిన్ననాగారం గ్రామసభ తీర్మాణం

*నెల్లికుదురు,నవంబర్ 29,ప్రభాతవార్త :*

మండలంలోని చిన్ననాగారం అటవీ,రెవిన్యు శివారు భూముల్లో పోడు చేసుకుంటున్న చిన్ననాగారం ఎస్సీలకే హక్కు పత్రాలు ఇవ్వాలని,సాధ్యం కాని యేడల ఫారెస్టు భూములుగానే ఉంచాలని మంగళవారం చిన్ననాగారం



గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ గాయపు జయపాల్‌రెడ్డి అధ్యతన జరిగిన గ్రామసభలో గ్రామస్తులు తీర్మాణం చేశారు.అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ....రెవిన్యు అధికారులతో కుమ్మకై ఇప్పటికే కొందరు వ్యక్తులు విలువైన ఆటవి భూములను పట్టాలుగా చూపిస్తూ వందల ఎకరాలు సాగుచేసుకుంటున్నారని,కానీ గ్రామంలోని ఎస్సీలు మాత్రమే నిరుపేదలుగా మిగిలిపోయారని,ఎస్సీలు పోడుకోసం చదును చేసుకున్న భూములకు ప్రభుత్వం వెంటనే హక్కు పత్రాలు మంజూరి చేయాలని కోరారు.ఒకవేళ సాధ్యం కాని పక్షంలో ఆటవీ పరిరక్షణలో బాగంగా ఫారెస్టు భూములుగానే ఉంచి మొక్కల పెంపకం చేపట్టాలని ప్రభుత్వంను,ఆటవి అధికారులను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బైరు శ్రీనివాస్ ,బైరుహరిప్రసాద్, బైరు మంజుల,బద్రయ్యగౌడ్,బత్తిని యాదగిరి,తూల్ల యాకయ్య,మద్దెల కరుణాకర్,బైరు అశోక్,పంచాయతీ కార్యదర్శి గణేష్,చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కొరతతో ఇబ్బందులు పడుతున్నాం

*నెల్లికుదురు,నవంబర్ 29,ప్రభాతవార్త*

ప్రస్తుతం వరిధాన్యం కొనుగోలు నడుస్తున్నందున రైతుల వరిధాన్యంను కాంటాలు పెట్టడానికి హమానీలు లేకపోవడంతో ఇబ్బందులు పడ్తున్నామని



,దీనికి కారణమైన ఇసుక రవాణా నిలిపివేయాలని మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి గ్రామానికి చెందిన మహిళా సంఘాల సభ్యులు తాళ్ళ అనిత,సరళ,కవిత, భవాణి,పెరుమాండ్ల రవి,శ్రీను,వెంకన్నలు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కూలీలు ఇసుకపనికి వెళ్ళ కుండా ఇసుకరవాణాను నిరోదించడానికి ఆకేరువాగు వద్ద ట్రెన్చు కొట్టినట్లు తెలిపారు.అధికారులు సహకరించి కాంటాలు నడిచేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్ఐ పాషకు వినతిపత్రం అందచేశారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకట్‌రెడ్డి,గుర్రం మురళి,గోపాల్, సంజీవ, చింత కుంట్ల ఉప్పలమ్మతోపాటు పలువురు పాల్గొన్నారు.

## మృతదేహన్ని సందర్శించిన వైఎస్ ఎంపిపి

*నెల్లికుదురు,నవంబర్ 20,ప్రభాతవార్త :*

మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి గ్రామానికి చెంది,మహబాద్ మండలం రజాల్‌పేటలో విద్యుత్ విభాగంలో జెఎల్ఎంగా విధులు నిర్వహిస్తున్న దాసరి సాయిలు (45) అనారోగ్యంతో మృతి చెందిగా,మృతదేహన్ని స్థానిక యువజన నాయకులతో కలిసి వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్ సందర్శి ంచి,మృతదేహానికి పూల మాలలు వేసి ఘనని వాళ్ళర్పించారు.ఈ సందర్భంగా



మాట్లాడుతూ..ప్రభుత్వం కుటుంబాన్ని ఆదుకుంటుందని, కుటుంబ సభ్యుల అభ్యర్ధన మేరకు మృతుడు ప్రభుత్వ ఉద్యోగి ఐనందున ఇంటిలో ఒక్కరికి ఉద్యోగం కోసం తాము ఎమ్మెల్యే సహకారంతో కృషి చేస్తామని,కుటుంబానికి తెరాస పార్టీ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షులు బొల్లు లింగమూర్తి, మాజీ సర్పంచ్ మాదగాని సోమయ్య ,శ్రీను,సుధాకర్, రవి, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## భాషోపాధ్యాయ సంస్థ జిల్లా అధ్యక్షునిగా సిరికొండ కుమారస్వామి

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు29 ప్రభాతవార్త :*

రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ జనగామ జిల్లా కమిటీ నూతన అధ్యక్షులుగా స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రానికి చెందిన సిరికొండ కుమారస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా మంగళవారం కుమారస్వామి మాట్లాడుతూ భాషాపండితుల అప్‌గ్రేడేషన్, బదిలీలు తొందరగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. భాషోపాధ్యాయల సమస్యల సాధనకై కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో తనకు ఈ బాధ్యతలు అప్పగించి చక్రవర్తుల శ్రీనివాస్, బొల్లం కుమారస్వామి, మర్రిపల్లి రమేష్, జీవీవీ ప్రసాద్, సహకరించిన ప్రతీ ఒక్కరికి కుమారస్వామి కృతజ్ఞతలు తెలియచేశారు.

## భక్తి శ్రద్ధల నడుమ మహాపడిపూజ

*దంతాలపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త*

ఎంతో కఠినమైన నియమాలతో అయ్యప్పస్వామి మాల ధరించిన అయ్యప్ప భక్తులు 41 రోజులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సోమవారం సాయంత్రం నుండి మంగళవారం తెల్లవారు జామున వరకు మండల కేంద్రానికి చెందిన గురుస్వామి చీకటి మహేష్ నివాసంలో జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయ ప్రధాన పూజారి నంబూద్రి స్వాముల చేత మహాపడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు భక్తి శ్రద్ధలతో భజనలు చేసుకుంటూ అయ్యప్పను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు అనంతుల వెంకట స్వామి, యాకయ్య, రాంరెడ్డి, భూపతి కాశయ్య, నరేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## సిఐటియు మండల కన్వీనర్‌గా సైదులు

*నెల్లికుదురు,నవంబర్ 29,ప్రభాతవార్త*

సిఐటియు మండల కన్వీనర్‌గా మండలంలోని మునిగలవీడు గ్రామానికి చెందిన ఇసంపెల్లి సైదులును ఎంపిక చేసినట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి ఆకుల రాజు తెలిపారు.ఈ సందర్భంగా విలేకరులతో సైదులు మాట్లాడుతూ.. ..కార్మికవర్గాల హక్కుల సాధనకోసం నిత్యం జరిగే పోరాటంలో తనవంతు కృషిచేస్తామన్నారు.మండల కమిటీలో తనతోపాటు మొత్తం 14మందిని నియమించినట్లు తెలిపారు.మండల కమిటీ సభ్యులుగా కనకం వెంకన్న ,జక్కుల శ్రీనివాస్,ప్రసాద్,మద్ది కృష్ణ మూర్తి,సాయికుమార్, లక్పతి,దస్తగిరి, సమ్మయ్య,సరస్వతి,పద్మ, జ్యోతి,శ్రీనివాస్, హనుమంతు, యశోద,యాకయ్య,వెంకన్నలతోపాటు పలువురు ఉన్నట్లు తెలిపారు.



## టీఆర్ఎస్‌పార్టీలో భారీగా చేరికలు

*రఘునాథపల్లి, నవంబరు29 ప్రభాతవార్త :*

మండలంలోని నిడిగొండ గ్రామానికిచెందిన టీడీపీ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు టీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు వారాల రమేష్ ఆధ్వర్యంలో



మండలకేంద్రంలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే రాజయ్య సమక్షంలో తెరాసలో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు టీఆర్ఎస్‌పార్టీలో చేరడం జరుగుతుందన్నారు. అనంతరం ముఖ్యమంత్రి దీక్ష దివస్‌రోజు సందర్భంగా ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ముసిపట్ల విజయ్, టీఆర్ఎస్ పార్టీ మండల సమన్వయ కమిటీ సభ్యులు నామాల బుచ్చయ్య, మడ్లపల్లి సునీత, టీఆర్ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు తిప్పారపు మమత, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి తిప్పారపు రమ్య, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి తాటికొండ వెంకటేశ్‌యాదవ్, నాయకులు బిర్రు మధు, జేరిపోతుల మహేందర్, ఆరూరి శ్రీనివాస్, దురగొల్ల యాదగిరి, మాదారం సర్పంచ్ గుడి రాంరెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటుహక్కును నమోదు చేసుకోవాలి

*జఫర్‌గడ్, నవంబరు29 ప్రభాతవార్త :*

18సంవత్సరాలు నిండిన యువతీ యువకులు తప్పనిసరిగా ఓటుహక్కును నమోదు చేసుకోవాలని తహసీల్దార్ స్వప్న అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వరనయంలో ఓటునమోదు కార్యక్రమం ఓటుపై అవగాహన కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి జఫర్‌గడ్ ఎమ్మార్వో స్వప్న విద్యార్థులకు ప్రజా స్వామ్యంలో ఓటు యొక్క విలువల గురించి తెలియచేస్తూ 18సంవత్సరాలు దాటిన విద్యార్థులందరు కూడా ఓటు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీకాంత్, జిల్లా ఎన్ఎస్ఎస్ కన్వీనర్ డాక్టర్ జానీనాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






# ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తం

## మన్ననలు పొందుతున్న ఆలయ కమిటి

*గంగారం, నవంబర్ 29, (ప్రభాతవార్త*

ఆపదలో ఉన్నవారికి తన వంతుగా సాయ పడడం ఆయన నైజం. తనే కాకుండా తన తోటి వారిని, దాన గుణం ఉన్న వారిని కూడా ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వాములను చేయించడంలో ఆయన ముందుంటాడు. ఏదైనా అనారోగ్యం బారిన పడిన వారు, ప్రమాదాలకు గురై గాయపడిన వారు తమ తాహతుకు మించి ఖరీదైన వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో ఉన్నవారికి నేనున్నానంటూ ఆపన్నహస్తం అందిస్తాడు. పది మంది నుండి డబ్బులు పోగేసి భాధితులకు సాయపడతాడు. ఆయనే గంగారం మండలంలోని కోమట్లగూడెం కోదండరామాలయ కమిటి చైర్మన్ సైప సురేష్. మండలంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా తన కమిటీ సభ్యులతో కలిసి ఏదో రకంగా సాయమందించేందుకు ముందుకొచ్చే సురేష్ తాజాగా మరో కుటుంబాన్ని కూడా ఆదుకున్నాడు. రోడ్డు ప్రమాదంలో గాయపడి వెన్నుపూస విరిగి వైద్యం కోసం ఇబ్బందులు పడుతున్న మహిళకు వైద్యం కోసం చేయూత నిచ్చారు. మండలంలోని కాటినాగారం గ్రామానికి చెందిన కాసుల రాణి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ సంఘటనలో వెన్నుపూస విరిగి వైద్యానికి ఇబ్బంది పడుతున్న క్రమంలో సైప సురేష్‌తో పాటు ఆలయ కమిటి సభ్యులు ఆమెను ఆదుకునేందుకు తమ వంతు కృషి చేసారు. రాణి దైన్య స్థితిని సోషల్‌మీడియా ద్వారా తమకు తెలిసిన వారికి తెలిసే విధంగా ప్రచారం చేసారు. ఈ క్రమంలో విరాళాల రూపంలో రూ.53వేలు సేకరించగలిగారు. ఈమొత్తాన్ని మంగళవారం భాధితురాలికి అందజేసి మెరుగైన వైద్యం చేయించుకునేలా ప్రోత్సహించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ గంగారం మండలంలో ఎవరికైనా ప్రమాదాలు జరిగి వైద్యం చేయించుకోలేని నిస్సహాయ స్థితిలో ఉంటే తమకు సమాచారమివ్వాలని, తమ కమిటీ తరపున వారిని ఆదుకునేందుకు, ఆర్థిక సహాయం అందజేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కాగా వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో ఉన్న నిరుపేదరాలు రాణికి తమ చేయూతనందించిన కోదండరామాలయ కమిటి చైర్మన్ సురేష్‌ను, కమిటి సభ్యులను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రతాపని శ్రీకాంత్, సంతోష్, సైప రాంచెందర్, గొగ్గేల లక్ష్మయ్య, మాదారపు సతీష్, గుండు నవీన్, గిరిగాని రవి, తల్లా అశోక్, కాసుల కృష్ణ, కొండూరు సంతోష్, గుండగాని రాజు, జనగం వెంకన్న, ఈసం సునిత, ఈసం రాములు పాల్గొన్నారు.



# రైలు కింద పడి వ్యక్తి మృతి

*కేసముద్రం, నవంబర్ 29, (ప్రభాతవార్త*

రైలు పట్టాలు దాటుతున్న క్రమంలో ఓ వ్యక్తి రైలు ఢీకొట్టి మృతి చెందిన సంఘటన మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో జరిగింది. రైల్వే జిఆర్పి పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. అన్నారం గ్రామానికి చెందిన అల్వాల్ రవి (40) తాళ్లపూసపల్లి గ్రామ శివారులో పొలం పను లు ముగించుకొని తిరిగి వెళుతున్న క్రమంలో సోమవారం అర్ధరాత్రి వేళ రైల్వే స్టేషన్ వద్ద ట్రాక్ దాటుతుండగా ఎదురుగా వచ్చిన రైలు ఢీ కొట్టింది. ఈ సంఘ టనలో రవి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సమాచారం అందుకున్న జిఆర్పి పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ జరుపుతున్నారు.



# విద్యార్థులకు టై బెల్టుల పంపిణి

*కేసముద్రం, నవంబర్ 29, (ప్రభాతవార్త*

స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులకు ఆ పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో టైలు, బెల్టులు పంపిణీ చేసారు. ఈ మేరకు మంగళవారం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్పీటి శ్రీదేవి చేతుల మీదుగా టై, బెల్టులు పంపిణి చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్పీటి మాట్లాడుతూ విద్యార్థుల పట్ల చొరవ చూపిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బి.ప్రమీల, ఉపాధ్యాయ బృందం కె.నాగయ్య, యస్.రజిత, ఎ.జ్యోతిశ్రీ పాల్గొన్నారు.



# టివివి అధ్యక్షుడిగా సుధాకర్

*కేసముద్రం, నవంబర్ 29, (ప్రభాతవార్త*



తెలంగాణ వికలాంగుల వేదిక మండలశాఖ నూతన కార్యవర్గ ఎన్నికను మంగళవారం నిర్వహించారు. అధ్యక్షుడిగా మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన చేగోని సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా తాళ్లపూసపల్లి గ్రామానికి చెందిన కాలేరు జ్యోతిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ ఎన్నిక సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న కెవివి రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ బుర్ర ఉపేందర్‌గౌడ్ మాట్లాడుతూ మండలంలోని దివ్యాంగులందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని, దళితబంధులో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, దివ్యాం గుల ఆర్థిక స్థితిగతులు మెరుగు పడేలా ప్రోత్సహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. నూతనంగా అధ్యక్ష, కార్యదర్శులుగా తమను ఎన్ను కున్నందుకు సుధాకర్, జ్యోతిలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజు, జ్యోతి, సునిల్, వేణు, కుమారస్వామి, నరసయ్య, రాంబాబు, నరేష్, శ్రీదేవి, సంపత్, కృష్ణ, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు ఘనసన్మానం

*జనగామ, నవంబరు29 (ప్రభాతవార్త :*

స్వచ్ఛ సర్వేక్షన్ 2022కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రస్థాయిలో 50వేల జనాభానుంచి లక్ష జనాభావరకు కలిగిన మున్సిపాలిటీలలో మన జనగామ మున్సిపాలిటీకి మూడవ స్థానం సాధించినందుకు గాను పారిశుధ్య కార్మికులను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో



మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, కమిషనర్ జె.రజిత, వైస్‌చైర్మన్ మేకల రాంప్రసాద్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఛలో కలెక్టరేట్‌కు తరలి రావాలి

*గంగారం, నవంబర్ 29, (ప్రభాతవార్త*

ప్రభుత్వం వెంటనే ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలని కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 30న ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద చేపట్టనున్న నిరసన కార్యక్రమానికి గంగారం మండలం నుండి కాంగ్రెస్‌శ్రేణులు తరలి వచ్చి విజయవంతం చేయాలని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు కోరారు. టిపిసిసి ఆదేశానుసారం ఎమ్మెల్యే సీతక్క, డిసిసి అధ్యక్షుడు నల్లెల్ల కుమారస్వామిల ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ నిరసన కార్యక్రమం సందర్భంగా ధరణి పోర్టల్ రద్దుతో పాటు రైతులందరికీ పట్టాలు అందించాలనే డిమాండ్‌తో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. మండలంలోని వివిధ స్థాయిల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా, యువజన విభాగం నాయకులు ఈ కార్యక్రమానికి పెద్దెత్తున తరలిరావాలని కోరారు.

# ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలి

*కేసముద్రం, నవంబర్ 29, (ప్రభాతవార్త*

రాష్ట్రంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు చేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్‌రెడ్డి



పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మంగళవారం బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రాంచందర్‌రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గిరిజనమోర్చా, కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాటోతు హుస్సేన్‌నాయక్, కొండపల్లి శ్రీధర్‌రెడ్డిలతో కలిసి పాల్గొన్న సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపిని గ్రామస్థాయి నుండి సంస్థాగతంగా అభివృద్ధి పరచేందుకు ఆయా మండలాల, గ్రామాల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు కృషి చేయాలన్నారు. త్వరలోనే సాధారణ ఎన్నికలు వచ్చే సంకేతాలు వెలువడుతున్న క్రమంలో పార్టీ క్యాడర్ బలంగా తయారై ప్రజాక్షేత్రంలో తిరగాలని, మహబూబాబాద్ నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరవేయడానికి సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆర్. కొమురయ్య, వి.వెంకటేశ్వర్లు, సిహెచ్ వెంకన్న, సిహెచ్ మహేష్, యాప సీతయ్య, సోమయ్య, లక్ష్మణ్‌నాయక్, రాంబాబు, సురేందర్‌రెడ్డి, హిందూ భారతి, కేసముద్రం మండల అధ్యక్షుడు పొదిల నర్సింహారెడ్డి, కార్యదర్శులు వెంకట్‌రెడ్డి, నాగేశ్వరచారి తదితరులు పాల్గొన్నారు.

# కెపిఐ రివార్డు అందుకున్న ఎస్ఐ

*కేసముద్రం, నవంబర్ 29, (ప్రభాతవార్త*

విధి నిర్వహణలో ప్రత్యేక ప్రతిభ కనబరచిన నేపథ్యంలో కేసముద్రం ఎస్ఐ రమేష్‌బాబు కెపిఐ రివార్డు అందుకున్నారు. ఈమేరకు మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్పీ శరత్‌చంద్రపవార్ చేతుల మీదుగా ఎస్ఐ ఈ అవార్డును అందుకున్నారు. ఫంక్షనల్ వర్టికల్ వారీగా జిల్లా పరిధిలో అక్టోబర్ మాసంలో విధి నిర్వహణలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఈ అవార్డులకు ఎంపిక చేయగా కేసముద్రం ఎస్ఐ రమేష్‌బాబు కూడా రివార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్‌బాబు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ చేతుల మీదుగా రివార్డు అందుకోవడం ఆనందంగా ఉందన్నారు.



# సంతోషి క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు29 (ప్రభాతవార్త :*

డివిజన్‌కేంద్రంలోని బస్టాండ్ వెనుకాల గల సంతోషి క్లినిక్ డయాగ్నస్టిక్స్ ఆస్పత్రిలో మంగళవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ కొలిపాక శివకుమార్ మాట్లాడుతూ పేదవారికి తమవంతు సహకారం అందించాలనే తపనతో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ శిబిరంలో చిన్నపిల్లలకు, స్త్రీలకు సంబంధించిన అన్ని రకాల వ్యాధులతోపాటు జ్వరం, డయోరియా, దగ్గు, దమ్ము, బీపీ,షుగర్, థైరాయిడ్,ఆస్తమా, టీబీ, పక్షవాతం మొదలగు వ్యాధులపై ఉచిత పరీక్షలు చేయడం జరిగిందన్నారు. రానున్న రోజులలో మరిన్ని ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తామని డాక్టర్ శివకుమార్ తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ స్వరూప్, కొలిపాక ఐలోని, లలిత, వార్డుసభ్యుడు కొలిపాక వేణు, క్రాంతికుమార్, రాజేష్, రమేష్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీఎస్టీ అట్రాసిటీ బాధితులకు సత్వర న్యాయం చేయాలి

## మూఢనమ్మకాల నిర్మూలను కృషి చేయాలి



### జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య

**ములుగు, నవంబర్ 29, ప్రభాతవార్త :** ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆయన ములుగు ఏఎస్పీ సుధీర్ ఆర్ కేకాన్‌తో కలిసి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేరాలకు పాల్పడిన వారు ఎట్టి పరిస్థితుల్లోను కేసుల నుంచి తప్పించుకోకుండా వారికి చట్ట పరిధిలో తగిన శిక్షపడేలా చూడాలన్నారు. జిల్లాలో అండర్ ఇన్వెస్టిగేషన్ కింద 14 కేసులు ఉన్నాయని, పెండింగ్ ట్రయల్ కేసులు 70 ఉన్నాయని అన్నారు. మళ్లీ నిర్వహించే విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నాటికి కేసులు పురోగతి ఉండాలని ఆయన తెలిపారు. జిల్లాలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ మూఢనమ్మకాల నిర్మూలనకు ప్రజల్లో అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గుడుంబా నియంత్రణకు పోలీస్ ఎక్సైజ్ శాఖ సమన్వయంతో కృషి చేయాలని, గుడుంబా బాధితులకు బైండోవర్ చేసి పునరావాసం కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలానికి ఒకరు చొప్పున దళిత దివ్యాంగులకు దళిత బంధు పథకంలో ప్రాధాన్యత కల్పించాలని ఎస్సీ కార్పోరేషన్ ఈడీని ఆదేశించారు. ఈ సమావేశంలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లాలోని కొన్ని సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుపోగా సానుకూలంగా స్పందించారు. పోలీసు స్టేషన్‌లో ఏదైనా ఎస్సీ, ఎస్టీల దరఖాస్తులు వస్తే పరిశీలించిన తరువాతనే త్వరిత గతిన కేసులు నమోదు చేసి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. జిల్లాలో గుడుంబా, మనీ లాండరింగ్ వంటి అధిక వడ్డీ వ్యాపారులను గుర్తించి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. ఎస్సీ హాస్టల్ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ లో నీటి సౌకర్యం కరెంటు సౌకర్యం కోసం సంబంధిత అధికారులు ఎస్టిమేషన్ వేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వై.వి గణేష్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి జి. భాగ్యలక్ష్మి, ఈడి తుల రవి, సభ్యులు నక్క భిక్షపతి, జన్ను రవి, చుంచు రవి, రాసమల్ల సుకుమార్, నూనావత్ మహేష్ నాయక్, తహసీల్దార్లు ఎం. శ్రీనివాస్, సంజీవ, రాజ్ కుమార్, ఎంపీడీఓ ఇక్బాల్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి మరో రూ.10 కోట్ల నిధులు విడుదల

**నర్సంపేట, నవంబర్ 29, ప్రభాతవార్త**

నర్సంపేట ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి రూపాయలు పది కోట్లు విడుదలైనట్లు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసిఆర్‌కి, మంత్రి హరీష్‌రావుకి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు చుట్టు ప్రక్కల గ్రామాల్లో ఉన్న నిరుపేద ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యాన్ని అందించడం కోసం తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ అనుమతితో మంత్రి హరీష్‌రావు సహకారంతో నర్సంపేట ప్రాంతానికి జిల్లా ఆసుపత్రి మంజూరి కావడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఉన్న ఏరియా ఆసుపత్రిని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేస్తూ అనుమతులు కూడా జారి చేశారు. అందులో భాగంగా ఇటీవల కాలంలో నర్సంపేట జిల్లా ఆసుపత్రి నిర్మాణం కోసం రూ 58 కోట్లు నిధులను రాష్ట్ర వైద్య అండ్ ఆరోగ్య శాఖ మంజూరి చేశారన్నారు. ఆసుపత్రి నిర్మాణ పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. అదనంగా కాంపోండ్‌వాల్, గ్రీనరి, స్టాఫ్ క్వార్టర్ రోగుల అటేండెంట్ షెడ్ ఇంటర్నల్ సీసీ రోడ్డు, ఇతర సదుపాయాల కోసం రూ.10కోట్ల నిధులను తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ విడుదల చేసింది. గతంలో నర్సంపేట ప్రాంతానికి పర్యటనలో భాగంగా వచ్చిన ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు ప్రజల తరుపున అడిగిన కోరిక మేరకు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ అనుమతితో నేడు నర్సంపేట జిల్లా ఆసుపత్రికి అదనంగా మరో రూ.10 కోట్ల నిధులను విడుదల చేయడం జరిగిందన్నారు. ఈపనులకు త్వరలో టెండర్లు పిలిచి పనులను మొదలు పెడుతామన్నారు. మరో ఆరు నెలల్లో అన్ని సౌకర్యాలతో నర్సంపేట జిల్లా ఆసుపత్రిని పూర్తి స్థాయిలో నిర్మాణం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.



# పంచాయతీలలో నిధులు నిల్

## మూడు నెలలుగా సిబ్బందికి జీతాల్లేవ్

## అప్పుల పాలవుతున్న సర్పంచ్‌లు

## నిధులు విడుదల అయితేనే పరిపాలన సులభతరం

**ప్రభాతవార్త- నల్లబెల్లి:** గత ఆరు నెలల ముందు నుండి 14వ ఆర్థిక ప్రణాళికకు సంబందించిన నిధులు గ్రామపంచాయతీలకు రాకపోవడంతో పరిపాలన కొనసాగింపు ఇబ్బందిగా మారిందని దీంతో సర్పంచ్‌లు అప్పుల పాలై అనేక కష్టాలలో కూరుకుపోయినట్లు పలువురు సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని అన్ని గ్రామాల గ్రామపంచాయతీలలో ప్రభుత్వం నుండి నిధులు విడుదల కాక అభివృద్ధి పనులు చేయాలంటే సర్పంచ్‌లు అప్పుల పాలు కావాల్సిందే అని ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ సిబ్బందిని మల్టీపర్పస్ వర్కర్లుగా గుర్తింపు నిచ్చి వారికి గౌరవం కల్పించినప్పటికి ఆ మల్టీ పర్పస్ వర్కర్లకు మూడు నెలలుగా జీత బత్యాలు రాకపోవడంతో అన్నమో రామచంద్ర అని అలమటిస్తూ బిక్కు బిక్కుమంటున్నారు. ఓ పక్క కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయ లోపం లేకపోవడంతో ఒకరిపై ఒకరు తీవ్ర ఆరోపణలు చేసుకుంటూ గ్రామ పంచాయతీలకు వచ్చే 14వ ఆర్థిక సంఘం నిధులు రావడం లేదని విమర్శలు బాహాటంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికి సర్పంచ్‌లు దాదాపు సంవత్సర కాలం నుండి గ్రామపంచాయతీలకు వచ్చే నిధులు రాకపోవడంతో శక్తికి మించిన అప్పులు చేసి పరిపాలన ముళ్ల కిరీటంగా మారిందని వాపోతున్నారు.

### ఈ సమస్య కేంద్ర ప్రభుత్వానిదా...? రాష్ట్ర ప్రభుత్వానిదా..?...

దాదాపు సంవత్సరంన్నర కాలం క్రితం నేరుగా గ్రామపంచాయతీలకు నిధులు మంజూరి చేస్తామని కేంద్ర ప్రభుత్వం ఆయా సర్పంచ్‌ల నూతన బ్యాంకు అకౌంట్లను ప్రారంభించాలని సూచించినప్పటికి ఇప్పటి వరకు ఆ ఖాతాలోకి డబ్బులు జమకాకపోవడం మరోపక్క ఇటీవల ట్రాయల్ రన్ పేరుతో ఆయా గ్రామపంచాయతీ ఖాతాల్లోకి కేవలం 10వేల నుండి 40వేల రూపాయల వరకు మాత్రమే డబ్బులు జమకావడం పట్ల పంచాయతీ పాలన గండంగా మారిందని పలువురు సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో పక్క రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుండి వచ్చే 14వ ఆర్థిక సంఘం నిధులు రాకపోవడంతో ఇప్పటి వరకే రాష్ట్ర ప్రభుత్వం శక్తికి మించిన నిధులను గ్రామపంచాయతీలకు కేటాయించిందని ప్రభుత్వ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ గ్రామపంచాయతీ పరిపాలన స్థంబించిపోయే అవకాశం ఉండటంతో ఇటు కేంద్ర ప్రభుత్వమా...? అటు రాష్ట్ర ప్రభుత్వమా..? ఈ సమస్యను కొనసాగిస్తున్నాయని ఇటు సిబ్బంది, అటు సర్పంచ్‌లు చెప్పకనే చెప్పుకోలేక గునుక్కుంటున్నారు. ఏదేమైనప్పటికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయాలకు అతీతంగా సమన్వయంతో గ్రామ పంచాయతీలకు నిధులను వెంటనే మంజూరి చేయడంతో పాటు గతంలో ఉన్న బకాయిలను సైతం వెంటనే చెల్లించి పంచాయతీ పరిపాలన సజావుగా సాగే విధంగా చూడటంతో పాటు మల్టీ పర్పస్ వర్కర్ల మూడు నెలల జీతాలను వెంటనే అందించి వారిని ఆర్థిక ఇబ్బందుల నుండి గట్టెక్కించాలని పలు వురు ప్రభుత్వాలను కోరుతున్నారు.





# పనులలో నాణ్యత లోపం లేకుండా చూడాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక



**మహబూబాబాద్, నవంబర్ 29, ప్రభాతవార్త:** జరుగుతున్న అభివృద్ధి పనులలో నాణ్యత లోపం లేకుండా నిర్మాణ పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలోని రైల్వే స్టేషన్ ఓవర్ బ్రిడ్జి, బంధం చెరువు, ఇందిరానగర్ ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైల్వే ఓవర్ బ్రిడ్జి కురవి రోడ్‌లో జీబ్రా క్రాసింగ్ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని అలాగే ఎల్ఈడీ లైట్లు ఏర్పాటుచేయాలని, బంధం చెరువు రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా ఇందిరా నగర్ కాలనీలో చేపడుతున్న సైడు కాలువ పనులను పరిశీలించి నాణ్యత లోపం లేకుండా చేపట్టాలని సూచించారు. కలెక్టర్ వెంట అధికారులు తనేశ్వర్, విద్యాసాగర్, దుర్గా ప్రసాద్, తహశీల్ధారు నాగభవాని, మున్సిపల్ కమీషనర్ ప్రసన్న రాణి, డీఈ ఉపేందర్, జిల్లా ఉద్యానవన శాఖాధికారి సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఈజీఎస్ రికార్డులు పరిశీలించిన రాష్ట్ర పరిశీలకులు



**ములుగు, నవంబర్ 29, ప్రభాతవార్త :** మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో పనులకు సంబంధించిన రికార్డులను మంగళవారం రాష్ట్ర ఇంటర్నల్ ఆడిటర్స్ పరిశీలించారు. ఎంఎన్ఆర్ఈజీఎస్ డిప్యూటి సీఈఓ నాగలక్ష్మి బృందం, వెంకటాపూర్, పాలంపేట గ్రామాల్లో జరిగిన పనులను పని ప్రదేశాలకు వెళ్లి పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో భద్రపరిచిన పనులకు సంబంధించిన రికార్డులను ఆడిట్ బృందం ఎంపీడీఓలు డి. బాలరాజు, ఎం. రాజు, ట్రైనింగ్ కో ఆర్డినేటర్ విద్యుల్లత పరిశీలించారు. వీరి వెంట ఏపీఓ నారగోని సునీత, ఈసీ రాజేశ్ కుమార్, టిఏలు సురేష్, నిరంజన కంప్యూటర్ ఆపరేటర్లు నరేందర్, స్రవంతి, ఫీల్డ్ అసిస్టెంట్లు పోలోజు రామాచారి, విక్రమ్, ఉన్నారు. అనంతరం రామప్ప రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరి వెంట పాలంపేట సర్పంచ్ డోలి రజిత శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శ్రీలేఖ తదితరులు ఉన్నారు.

# కేయూ బయోటెక్నాలజీ విభాగ పరిశోధకురాలు స్ఫూర్తి వీరకు డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు29 ప్రభాతవార్త :**



కేయూ బయోటెక్నాలజీ విభాగ పరిశోధకురాలు స్ఫూర్తి వీరకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ స్ఫూర్తి వీర "టిష్యూకల్చర్ స్టడీస్, బయో కెమికల్ ఎనాలసిస్ అండ్‌సిల్వర్ నానోపార్టికల్‌ప్రొడక్షన్ ఇన్ కోర్రాల్లోకార్పున్ ఎపిగిస్" అనే అంశంపై విభాగ సహ ఆచార్యులు డాక్టర్ టి.శాస్త్రీ పర్యవేక్షణలో పూర్తిచేశారు. హన్మకొండకు చెందిన డాక్టర్ స్ఫూర్తి వీరను పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.